APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



గ్రామసభలో సొంత డబ్బులిచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే 2లో



కేసీఆర్ పాపమే ప్రజలకు శాపం : వివేక్ వెంకటస్వామి 2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 23-01-2025 | సంపుటి : 15 | సంచిక : 190 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

# రేవంత్‌కు ఢిల్లీ డ్యూటీ!

- హస్తిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార బాధ్యతలు
- కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తాజా నిర్ణయం
- స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో సీఎం పేరు
- ప్రజలు నమ్మేలా చేయడంలో అప్పట్లో సఫలం
- ఢిల్లీ ప్రజలపై రేవంత్ ప్రభావం ఎంతో..?



**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో ప్రధాన పార్టీలు ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే ప్రధానపార్టీలైన బీజేపీ,ఆప్, కాంగ్రెస్ పార్టీలు కీలక హామీలు ఇస్తూ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రధాన పార్టీలు హామీలను ఇవ్వడమే కాకుండా వాటిని ప్రజలు నమ్మేలా చేయడం కూడా ఆ పార్టీ నాయకులపైనే ఉంటుంది. ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి రావడానికి అన్ని పార్టీల నాయకులు హామీలను ఇస్తారు. అయితే ఏ నాయకుడు చెప్పిన మాటలు ప్రజల్లోకి వేగంగా వెళుతున్నాయి, ఎవరు చెప్పిన మాటలను ప్రజలు నమ్ముతున్నారు అన్నదాన్ని బట్టి ఓట్లు పడి అధికారం దక్కుతుంది. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కూడా కీలక హామీలను ఇచ్చింది. ఆ హామీలను ప్రజలు నమ్మేలా చేయడంలో రేవంత్ రెడ్డి అప్పట్లో సఫలం అయ్యారు. అందుకే అధికారంలోకి

మిగతా 2వ పేజీలో...




# అవేవీ..?

## ప్రజాపాలన పాత దరఖాస్తులేమైనట్టు?

## మళ్లీ దరఖాస్తుల స్వీకరణపై ప్రజల్లో ఆగ్రహం

- గ్రామసభల్లో అధికారులు, నేతలకు నిరసన సెగ
- రేవంత్ సర్కారు తీరుపై మండిపడ్డ ప్రజానీకం
- జాబితాలో పేర్లు లేక పోవడంపై జనంలో అసహనం
- కాంగ్రెస్ కార్యకర్తలకు ఎట్లా ఇచ్చారని ప్రశ్నల వర్షం
- అనేకచోట్ల లబ్ధిదారుల జాబితా రీసర్వే కోసం పట్టు
- సమాధానం చెప్పలేక తల పట్టుకుంటున్న అధికారులు
- పోలీసు పహారాలో సభలు నిర్వహించాల్సిన దౌర్భాగ్యం
- పలు చోట్ల ప్రశ్నించేవారిపై పోలీసుల చేత జులుం
- పజల ఆందోళనలతో సభలకు మధ్యలోనే మంగళం

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
కాంగ్రెస్ గ్యారెంటీల పుట్ట పగిలింది. అలవిగాని హామీలిచ్చి ఆనక వాటిని ఎగ్గొట్టి అమలు చేస్తున్న కొద్దిపాటి పథకాల్లోనూ కోతలు, కొర్రీలు పెడుతున్న రేవంత్ సర్కారు తీరుపై జనాగ్రహం పెల్లుబికింది. గ్యారెంటీలపై ఎవరిని అడగాలో? తెలియక ఇన్నాళ్లూ వేచిచూసిన జనం గ్రామసభల్లో తమ ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. రేషన్ కార్డులు, రైతుభరోసా,ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన గ్రామసభల సాక్షిగా అధికారులపై ప్రశ్నలవర్షం కురిపించారు. లబ్ధిదారుల జాబితా ల్లో తమ పేర్లు ఎందుకు లేవంటూ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలను ఎక్కడికక్కడ నిలదీశారు. కాంగ్రెస్ గ్యారెంటీల పుట్ట పగిలింది. అలవిగాని హామీలిచ్చి.. ఆనక వాటిని ఎగ్గొట్టి.. అమలు చేస్తున్న కొద్దిపాటి పథకాల్లోనూ కోతలు, కొర్రీలు పెడుతున్న రేవంత్ సర్కారు తీరుపై జనాగ్రహం పెల్లుబికింది. గ్యారెంటీలపై ఎవరిని అడగాలో తెలియక ఇన్నాళ్లూ వేచిచూసిన జనం..

మిగతా 2వ పేజీలో...

## గ్రామసభల్లో గొడవలు బీఆర్ఎస్ చేయించినవే

- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆవేదన
- బీఆర్ఎస్ చేతకాని తనం వల్లే సమస్యలని నిర్వేదం
- గతంలో ఎమ్మెల్యేలు చెప్పిన వాళ్లకే పథకాలు
- ఏ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు
- పదేళ్ల తర్వాత గ్రామసభలు జరగడం గర్వంగా ఉంది
- అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఇతర పథకాలిస్తాం..




2లో

# రాష్ట్రంలో కాంగ్రెస్ సోయిలేని పాలన

- ప్రజాప్రతినిధులకే రక్షణ లేదు
- దాడి చేసిన వారిని వదిలి బాధితులపై కేసులా
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకు కూడా రక్షణ లేకుండాపోతుందని, కాంగ్రెస్ గూండాలు హద్దులు దాటుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో దివ్యాంగుడైన ఒక మాజీ ఎమ్మెల్యేకే రక్షణ లేదని.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి దుండగులు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు. బీఆర్ఎస్‌కు భయపడి నల్గొండ రైతు మహాధర్నాకు అనుమతి ఇవ్వలేదని.. ఫ్లెక్సీలు చింపి, ఏకంగా ఓ ప్రభుత్వ ఆఫీసులో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గూండాలు దివ్యాంగుడైన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని బూతులు తిడుతూ పోలీసుల ముందే దాడికి పాల్పడ్డారని మండి పడ్డారు. దాడి చేసింది మంత్రి గూం డాలు అయితే.. పోలీసులు భూపాల్ రెడ్డిని అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఫైర్ అయ్యారు. ప్రశ్నించిన తమ

మిగతా 2వ పేజీలో...

# ఇంకెన్నాళ్లు ఇలా దరఖాస్తుల జాతర

- ఎన్నిసార్లు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**సిద్దిపేట- నీలగిరివార్త :**
దరఖాస్తుల పేరుతో ప్రజల ఉసురు ఎందుకు పోసుకుంటున్నారు? ప్రజల డబ్బులు ఎందుకు వృధా చేస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు ప్రశ్నించారు. ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టాలి? దరఖాస్తు పెట్టిన ప్రతిసారి 30, 40 రూపాయలు ఖర్చు అవుతుందని, ప్రజాపాలనలో అప్లికేషన్ పెట్టాం, మీ సేవలో అప్లికేషన్ పెట్టాం, ఇప్పుడు మళ్లీ గ్రామసభల్లో అప్లికేషన్ పెట్టుకున్నామని ప్రజలు అంటున్నారని, ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆన్ లైన్ దరఖాస్తులు కట్టగట్టి పక్కకు పడేయడం వల్ల మళ్ళీ మళ్ళీ దరఖాస్తులు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. సిద్దిపేట

మిగతా 2వ పేజీలో...

# హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్!

- కంట్రోల్ ఎస్ సంస్థతో ఒప్పందం
- రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు అంగీకారం
- 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు
- తెలంగాణ వృద్ధిలో మరో మైలురాయి
- మంత్రి శ్రీధర్‌బాబు




**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణ ప్రభుత్వం దావోస్‌లో పెట్టుబడుల వేట కొనసాగిస్తోంది. ఇదివరకే యూనిలీవర్, హెచ్‌సీఎల్ లాంటి దిగ్గజ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. తాజాగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కంట్రోల్ ఎస్ ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు చేశారు. తెలంగాణలో అత్యాధునిక డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు తెలంగాణ బృందంతో భేటీ అనంతరం సంతకం చేసింది. దావోస్‌లో జరుగు తున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఈ కంపెనీ రూ. 10,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఓవరాల్‌గా 400 మెగావాట్ల

మిగతా 2వ పేజీలో...



## మూసీ ప్రక్షాళన పేరుతో అక్రమాలు

**యాదాద్రిగిరి ప్రదక్షిణలో పాల్గొన్న కవిత**


**యాదాద్రి- నీలగిరివార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ నీటిని కాకుండా మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న పేదల ఇళ్లను ప్రక్షాళన చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. మూసిని గోదావరితో అనుసంధానం చేయడానికి 1700 కోట్లతో కేసీఆర్ ప్రణాళికలు సిద్ధం చేశారని తెలిపారు. మళ్లీ రూ.7500 కోట్లతో మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తీసుకురావడానికి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. మూసీని ఏటీఎంగా మార్చుకొని వచ్చిన డబ్బులను ఢిల్లీ పంపిస్తున్నారని ఆరోపించారు. రౌడీ మూకలతో దాడులు

మిగతా 2వ పేజీలో...

# అప్పుడు ఐటి.. ఇప్పుడు ఎఐ




- ఏఐ యూనివర్సిటీలో భాగస్వాములుకండి
- బిల్‌గేట్స్‌ను కోరిన సిఎం చంద్రబాబు
- ఎఐ ఆధారిత అభివృద్ధిపై ఇద్దరు చర్చలు



**దావోస్,నీలగిరివార్త :**
గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఏపీని గేట్‌వేగా నిలపాలని ఏపీ సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు దావోస్ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ మాజీ సీఈవో బిల్‌గేట్స్‌తో చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని సీఎం కోరారు. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న వరల్డ్ క్లాస్ ఏఐ యూనివర్సిటీ సలహామండలిలో భాగస్వాములు కావాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా ఉన్నప్పుడు మైక్రో సాఫ్ట్ పెట్టడంతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయా యని చంద్రబాబు గుర్తు చేశారు. దక్షిణ భారత్‌లో గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఏపీని గేట్‌వేగా నిలపాలని లోకేశ్ కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న వరల్డ్ క్లాస్ ఏఐ యూనివర్సిటీ సలహామండలిలో భాగస్వాములు కావాలని కోరారు. సీఈవో హెల్త్ ఇన్నొవేషన్, డయాగ్నస్టిక్స్ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆఫ్రికా తరహాలో హెల్త్ డ్యాష్‌బోర్డ్‌ల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. బిల్‌గేట్స్ సలహాలు రాష్ట్ర

మిగతా 2వ పేజీలో...




## నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

**ట్విటర్ వేదికగా భావోద్వేగానికి లోనైన ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. 'నేటితో బేటీ బచావో, బేటీ పఢావో ఉద్యమానికి పదేళ్లు పూర్తవుతాయి. గత దశాబ్ద కాలంలో ఇది ఒక కీలక పరివర్తన, ప్రజల-ఆధారిత చొరవగా మారింది. అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని పొందిందని' ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. లింగ అడ్డంకులు,



మిగతా 2లో...

# రేవంత్‌కు ఢిల్లీ డ్యూటీ!

మొదటిపేజీ తరువాయి..

వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. అధికారాన్ని చేపట్టిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన అనేక హామీలను అమలు చేయడంపై రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. తెలంగాణలో తాము ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి సక్రమంగా అమలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం వద్ద మంచి పేరు ఉంది. తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత తొలిసారి పార్టీని అధికారంలోకి తీసుకురావడంతోపాటు ఇచ్చిన కీలక హామీలను అమలు చేస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం ఆనందాన్ని వ్యక్తం చేస్తుంది. తెలంగాణ ప్రజలు కూడా కాంగ్రెస్ పాలన పట్ల సంతృప్తిగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డిని తమకు ఆత్మీయ నేతల్లో ఒకరిగా రాహుల్ గాంధీ భావిస్తున్నారు. అందుకే దేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా రేవంత్ రెడ్డికి కీలక బాధ్యతలను అప్పగిస్తున్నారు. స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో రేవంత్ రెడ్డి ఉంటున్నారు.
గతంలో జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లోను ఆయన వెళ్లి ప్రచారం చేశారు. ప్రియాంక గాంధీ పోటీ చేసిన వయనాడ్ కు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ఎన్నికలకు కూడా రేవంత్ రెడ్డిని స్టార్ క్యాంపైనర్ల జాబితాలో కాంగ్రెస్ పార్టీ చేర్చింది. ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇస్తోంది. అయితే ఈ హామీలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పడంతోపాటు పార్టీని ఆదరించేలా చూడాల్సిన బాధ్యతను రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అప్పగించింది. తెలంగాణలో తాము ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తున్నామో? ఇక్కడ ప్రజలకి తెలియజేసే బాధ్యతను రేవంత్ రెడ్డి భుజాన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం మోపింది.

# ఇంకెన్నాళ్లు ఇలా దరఖాస్తుల జాతర

మొదటిపేజీ తరువాయి..

పట్టణం గాడిచర్లపల్లి 15వ వార్డ్ లో నిర్వహించిన గ్రామ సభలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. నిర్బంధాల మధ్య గ్రామసభలు నిర్వహిస్తున్నారని, ఎలక్షన్ల ముందు అందరికీ పరమాన్నం పెడుతామన్నారని, ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలని హరీష్ రావు నిలదీశారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వాన్ని చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. ఎగవేతల సిఎం రేవంత్ రెడ్డి, కోతల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కోతలు ఎన్నికల తర్వాత ఎగవేతలు అని చురకలంటించారు. రేవంత్ రెడ్డికి నిజాయితీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే యాసంగి వానకాలానికి కలిపి రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏడాదికి ఐదు లక్షల ఇల్లు కడతామని హామీ ఇచ్చారని, ఏడాది పూర్తయిందని ఒక్క ఇల్లయిన ప్రభుత్వం కట్టిందా? అని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిన ఇల్లులే తప్ప కట్టిన ఇళ్ళు లేవని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎస్సి, ఎస్టిలకు ఇల్లు కట్టుకునేందుకు ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కోటిమంది కూలీలు ఉంటే కోతలు పెట్టి ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వడం సరికాదన్నారు. ప్రతి మహిళకు కాంగ్రెస్ ప్రభుత్వం 30 వేల రూపాయలు బాకీ పడిందని, 13 నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. రేవంత్ రెడ్డి అవ్వాతాతలకు 4000 పెన్షన్ ఎప్పుడు ఇస్తావని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా వానకాలం, యాసంగికి కలిపి 15వేల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నామని, వ్యవసాయ కూలీలందరికీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ సోయిలేని పాలన

మొదటిపేజీ తరువాయి..

నేతను అరెస్ట్ చేసి.. దాడి చేసిన వారిమీద ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇదీ కాంగ్రెస్ అరాచక పాలన తీరని మండిపడ్డారు. తమ నాయకుడు కంచర్ల భూపాల్ రెడ్డి మీద జరిగిన పాశవిక దాడిని ఖండిస్తున్నానన్నారు. బాధ్యులపై కేసులు నమోదు చేయాలని రాష్ట్ర డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ ఎక్స్‌లో పేర్కొన్నారు ఇదిలాఉండగా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ తలసాని శ్రీనివాసరావు ఇంట్లో సమావేశమయ్యారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు.

# అప్పుడు ఐటి.. ఇప్పుడు ఎఐ

మొదటిపేజీ తరువాయి..

ఐటీ అభివృద్ధికి దోహదపడతాయన్నారు. చాలాకాలం తర్వాత చంద్రబాబును కలవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా బిల్‌గేట్స్ అన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. బిల్‌గేట్స్‌తో భేటీపై సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. '1995లో ఐటీ, 2025లో ఏఐ అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిను చాలా కాలం తర్వాత కలవడం ఆనందంగా ఉందని మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తన సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అంతకుముందు బిల్స్‌గేట్స్‌తో చంద్రబాబుతోపాటు నారా లోకేష్ భేటీ అయ్యారు.

# నేటితో బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు

మొదటిపేజీ తరువాయి..

పక్షపాతాలను అధిగమించడంపై ఈ ఉద్యమం దృష్టి సారించిందని, ఆడపిల్లలకు విద్య, అవకాశాలు ఉండేలా చూసేందుకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆడ పిల్లల లింగ నిష్పత్తులను సమతుల్యం చేయడం కోసం ప్రజలతోపాటు వివిధ కమ్యూనిటీ సంస్థలు చేపట్టిన ప్రయత్నాలకు, అంకిత భావానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న జిల్లాలు గణనీయమైన మెరుగుదలను సాధించాయని, అవగాహన ప్రచారాలు లింగ సమానత్వం, ప్రాముఖ్యతను తెలియజేయడంలో హితోదికంగా తోడ్పడ్డాయన్నారు. దేశంలోని మహిళల హక్కులను కాపాడేందుకు, వారి విద్యకు భరోసా కల్పించేందుకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్!


మొదటిపేజీ తరువాయి..

సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ రూపొందనుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని తెలంగాణ ప్రతినిధులు అంచనా వేశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కంట్రోల్ ఎస్ వారు నెలకొల్పనున్న ఈ డేటా సెంటర్ మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఐటీ సేవల సామర్థ్యం తెలంగాణలో పెరుగుఉందని, నగరంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని అన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుతో తెలంగాణ ఐటీ సేవలలో మరింత వృద్ధి సాధిస్తాయని కంట్రోల్ ఎస్ సీఈవో శ్రీధర్ పిన్నపురెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి సాంకేతిక అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోవటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం చేసుకోవడంపై గర్వంగా ఉందన్నారు. యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు ప్రభుత్వంతో చర్చలు జరిపింది. వినియోగ వస్తువుల తయారీలో యూనిలీవర్‌కు మంచి పేరుంది. కామారెడ్డిలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుతో పాట్ను బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు యూనిలీవర్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆపై టెక్ దిగ్గజం హెచ్‌సీఎల్ సైతం హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకొచ్చింది. 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో పెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.

# గ్రామసభలో సొంత డబ్బులిచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే

- రకరకాల సమస్యలను తెరపైకి తెస్తున్న గ్రామసభలు
- అక్కడ గ్రామసభ మీటింగ్ వదిలేసి దాబాలో గ్రామ కార్యదర్శి





బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :

గ్రామ సభలో రకరకాల సమస్యలు తెరపైకి వస్తున్నాయి. ఇప్పటి వరకు సంక్షేమ పథకాలు రావడం లేదని చాలా మంది ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలోనే తాజాగా గ్రామ సభలో సొంత డబ్బులు ఇచ్చారు కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశం. నకిరేకల్ మండలం కడపర్తిలో గ్రామసభకు హాజరయ్యారు కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశం. తనకు పెన్షన్ రావడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు చెప్పింది ఓ వృద్ధురాలు. దీంతో వెంటనే వ్యక్తిగతంగా ఆ వృద్ధురాలికి ఆర్థిక సాయం అందజేశారు కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశం. త్వరలోనే పెన్షన్ వస్తుందని వృద్ధురాలికి భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే వేముల వీరేశం గ్రామ సభలో సొంత డబ్బులు ఇచ్చారు. అక్కడ గ్రామ సభ మీటింగ్ వదిలేసి దాబాలో గ్రామ కార్యదర్శి ఇక ఆమనగల్లుమండలం కోనాపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య తీరు పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం గ్రామసభ జరగాల్సి ఉండగా.. గ్రామసభ సమావేశానికి పంచాయతీ కార్యదర్శి వెంకటయ్యతో పాటు గ్రామ ప్రత్యేక అధికారి హాజరై గ్రామసభ నిర్వహిస్తున్నారు. గ్రామసభ జరుగుతుండగా గ్రామ ప్రత్యేక అధికారి వెళ్తూ లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించాలని గ్రామ కార్యదర్శి వెంకటయ్యకు తెలిపి వెళ్లారు. గ్రామ ప్రత్యేక అధికారి వెళ్ళిన వెంటనే గ్రామ కార్యదర్శి పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి మధ్యాహ్నం భోజనం పేరుతో రాంనుంతల గేటు సమీపంలోని స్వాగత్ ధాబాలో ఇతర రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ఉండగా గ్రామస్తులు చూశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామ కార్యదర్శి తీరు పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రతిష్టాత్మకమైన గ్రామసభ మీటింగ్లో ఉండాల్సింది పోయి రాజకీయ పార్టీ నాయకులతో ధాబాలో ఇప్పుడు ఏం పని అని ప్రశ్నించారు. అనుకోని సంఘటనతో అయోమయానికి గురైన పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య మధ్యాహ్నం భోజనం చేయడానికి వచ్చానని బదులిచ్చారు. అక్కడ గ్రామస్తులు దరఖాస్తులు ఇవ్వడం కోసం ఎదురుచూస్తుంటే మీకు ఈ సమయంలో దాబాల్లో ఏం పని అని గట్టిగా ప్రశ్నించడంతో, పంచాయతీ కార్యదర్శులు వెంకటయ్య అక్కడి నుంచి పరారయ్యాడు.



## ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్‌ను కలిసిన ఎమ్మెల్సీ విఠల్..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

ఏఐసీసీ కార్యదర్శి, ఇన్చార్జి తెలంగాణ ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్ ను హైదరాబాద్ లో బుధవారం ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ కలిసారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని విశ్వనాథన్ ఎమ్మెల్సీ విఠల్ కు సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ విఠల్ విశ్వనాథన్ పెరుమాళ్‌ను సన్మానించి మొక్కను అందజేశారు.

# మూసీ ప్రక్షాళన పేరుతో అక్రమాలు

మొదటిపేజీ తరువాయి..



చేసే సంస్కృతి బీఆర్ఎస్‌ది కాదన్నారు. 'కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా మాజోలికి వస్తే ఖబడ్దార్' అంటూ హెచ్చరించారు. అప్లికేషను ఇవ్వగానే అన్ని ఇస్తాం అన్న కాం గ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి నీళ్లు విడుదల చేయకుండా రైతుల పంటలను ఎండ బెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని విమర్శించారు. నల్లగొండ మేథావుల్లారా కృష్ణ జలాలతో అన్యాయం జరుగుతుందని. .ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఒక్కటే అని ఎమ్మెల్సీ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో అతిపెద్ద పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట అని కవిత అన్నారు. కేసీఆర్ రూ.1200 కోట్లను పెట్టి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా యాదాద్రి అభివృద్ధి జరగాలన్నారు. లక్ష్మీనరసింహ స్వామి పుష్కరిణిని విరజానది పుష్కరిణిగా భావిస్తారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ గిరి ప్రదక్షిణలో పాల్గొనాలని కోరారు. మెట్ల ద్వారా స్వామివారి దర్శనం చేసుకుంటే గిరి ప్రదక్షిణం పూర్తవుతుందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం సంవత్సర కాలంలో అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. ప్రజలకు సేవ చేయడానికి లక్ష్మీనరసింహ స్వామి వారి దీవెనలు ఇవ్వాలని కోరుకున్నట్లు ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.

# కేసీఆర్ పాపమే ప్రజలకు శాపం : వివేక్ వెంకటస్వామి

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు డాక్టర్ వివేక్ వెంకటస్వామి బుధవారం నియోజకవర్గంలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఉదయం మందమర్రి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ పరిసరాలను కాలినడకన పరిశీలించారు. అక్కడ వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సొంతింటి కలను సహకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. అరులైన లబ్దిదారులందరికీ ఇళ్లను మంజూరు చేస్తాం అని భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ లక్ష 25 వేల కోట్ల రూపాయలను కాళేశ్వరం ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడని ఆ నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా నీడ లేని నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించే అవకాశం ఉండేదని కేసీఆర్ చేసిన పాపం నేడు ప్రజలకు శాపంగా మారిందని అన్నారు. కేసీఆర్ తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనతో తమ ఆశలన్నీ నెరవేరుతాయని ప్రజలు భావిస్తే కేసీఆర్ ఓటేంద్దు పోకడల వాళ్ళ రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గ్రామసభల్లో గత ప్రభుత్వ తప్పిదాలు స్పష్టంగా కనబడుతున్నాయి అని అన్నారు. రైతు భరోసా కోసం చేస్తున్న ఫీల్డ్ సర్వేలో సాగుకు యోగ్యంగా లేని భూములకు రియల్ ఎస్టేట్ వెంచర్లుకు, సినిమా థియేటర్లుకు, ఇటుక బట్టీలకు రైతు బంధు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం అని సర్వే పూర్తి అయ్యాక అసలైన లబ్ధిదారులకు ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున రైతు భరోసా కల్పిస్తుందని కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాలేదని అయినా కూడా కాంగ్రెస్ 6 గ్యారంటీలు అమలు చేస్తుందని తెలిపారు. అనంతరం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో జరిగిన సభలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లల ఓదెలు, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ సతీష్, బండి సదానందం, నోముల ఉపేందర్ గౌడ్, సొత్తుకు సుదర్శన్, గుడ్ల రమేష్, ఇసాక్ చోటు, సారంగపణి, ఆకారం రమేష్, మాయ తిరుపతి



కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గడ్డం కుటుంబ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**దేవుడి దర్శనానికి అందరూ సమానులే : ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి..**

చెన్నూర్ నియోజకవర్గంలోని జైపూర్ మండలంలోని వేలాల గ్రామంలో నిర్వహించనున్న మహాశివ రాత్రి జాతర సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పలు శాఖల అధికారులతో బుధవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించి జాతర జరిగే ప్రదేశాలను నేరుగా పరివేక్షించారు. వేలాలా గట్టు మల్లన్న జాతరను ఘనంగా నిర్వహించాలని అవసరమైన నిధులు విడుదల చేయాలని చెప్పారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. వీఐపీ వాహనాలను గుట్ట పైకి పంపకూడదని అన్నారు. దేవుడి దర్శనానికి అందరూ సమానులే అని దేవుడి దగ్గర ఎవరూ వీఐపీలు కాదని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. జాతరకు వచ్చే భక్తులకు మంచి నీటి సౌకర్యం కల్పించి, అవసరమైన టెంట్ లు వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, డీ ఎఫ్ ఓ, దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవేవీ..?

మొదటిపేజీ తరువాయి..

గ్రామసభల్లో తమ ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. రేషన్ కార్డులు, రైతుభరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన గ్రామసభల సాక్షిగా అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. లబ్ధిదారుల జాబితాల్లో తమ పేర్లు ఎందుకు లేవంటూ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలను ఎక్కడికక్కడ నిలదీశారు. మంగళవారం కూడా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడు వేల పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించగా, అన్ని చోట్లా సర్కారుపై ప్రజలు తిరగబడ్డారు. చాలా చోట్ల ప్రజల నిలదీతలు, ఆందోళనలు, నిరసనల తో సభలు అర్ధాంతరంగా నిలిచి పోయిన దృశ్యాలు. కొన్ని ప్రాంతాల్లో ముందస్తు సమాచారం లేక వెలవెలబోయాయి. దాదాపు అన్ని చోట్లా పోలీసులను మోహరించి ప్రజలపై ఉక్కుపాదం మోపుతూ సభలను మమ అనిపించడం కనిపించింది. అర్హులను వదిలేసి కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారినే పథకాలకు ఎంపిక చేశారని, ఇందిరమ్మ ఇండ్లకు ఒకే ఇంటి నుంచి ఇద్దరు, ముగ్గుర్ని ఎంపిక చేశారని, లేనివాళ్లను వదిలి ఉన్నోళ్లకే లబ్ధి కలిగేలా జాబితాలు తయారు చేశారని అధికారులను, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, పార్టీ నాయకులనునిలదీశారు. ఏ గ్రామ సభలో చూసినా సర్కార్‌పై ప్రజలు తమలో నిండిపోయిన అసంతృప్తిని వెళ్లగక్కారు.

**పాత దరఖాస్తులేమైనయ్? కొత్తగా ఇవ్వాలనటంపై తీవ్ర ఆగ్రహం**

నాలుగు పథకాలకు కొత్తగా దరఖాస్తులు ఇవ్వాలంటూ అధికారులు పత్రాలు విడుదల చేయడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తులు ఇచ్చామని, కులగణన సర్వేలో కూడా తమ వివరాలన్నీ చెప్పామని, తమకు సంబంధించిన అన్ని రకాల వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయని స్పష్టంచేశారు. మళ్లీ ఇప్పుడు ఎందుకు దరఖాస్తులు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని నిలదీశారు. ఓట్లప్పుడు చెప్పినదానికి, ఇప్పుడు చేస్తున్నదానికి పొంతన లేదని అధికార పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. మార్పు అంటే ఇదేనా అని దెప్పిపొడిచారు. సోమవారం జరిగిన గ్రామసభల్లో ప్రజల నిలదీతలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. మంగళవారం గ్రామసభలను పోలీసు పహారా మధ్య నిర్వహించారు. ప్రజలు ప్రశ్నిస్తారని, నిలదీస్తారన్న భయంతోనే సభల వద్ద పోలీసులను కాపలా పెట్టారన్న విమర్శలు వచ్చాయి. చాలాచోట్ల ప్రజాపాలన దరఖాస్తులు సరిపడా లేక ప్రజలు జిరాక్స్‌ల కోసం పరుగులు తీయడం కనిపించింది. ఒక్కో దరఖాస్తు ఫారాన్ని రూ.30 వరకు పెట్టి కొన్నట్లు దరఖాస్తుదారులు తెలిపారు.

- మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లిలోసొంత కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ పథకాల అమలుపై నిలదీశారు.
- కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని బంబార గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో నిరుపేద కుటుంబానికి చెందిన ఒంటరి మహిళ నూతి జ్యోతి తన పేరు లేకపోవటంతో గ్రామసభలో కన్నీరు పెట్టుకున్నది. పూరిగుడిసెలో కొడుకుతో ఒంటరిగా ఉంటూ కూలీ పనులు చేసుకునే తనకు ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకాలు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేసింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ప్రాతినిధ్యం వహిస్తున్నఅందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండల కేంద్రంలో గ్రామసభ ప్రారంభించిన కొద్దిసేపటికే ముగిసింది. ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని ప్రజలు నిలదీయడంతో చేసేదేమీ లేక అధికారులు మధ్యలోనే వెళ్లిపోయారు. దీంతో పారిశుధ్య కార్మికుడు యాదయ్య, సిబ్బంది దరఖాస్తులు స్వీకరించారు.
- ఖమ్మం నగరంలోని మూడో డివిజన్ బల్లేపల్లిలో ఇందిరమ్మ ఇల్లు జాబితాలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఉండడంతో స్థానికులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. సభకు హాజరైన ప్రతేకాధికారి నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో వివాదం కాస్త పెద్దదైంది. పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది.
- తమ గ్రామాన్ని కార్పొరేషన్ పరిధిలో కలపొద్దని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం మంగపేట గ్రామస్తులు డిమాండ్ చేశారు. పంచాయతీలో నిర్వహించిన గ్రామసభను అడ్డుకున్నారు. 'పల్లెలే ముద్దు.. కార్పొరేషన్ వద్దు' అంటూ నినాదాలు చేశారు.
- కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చొక్కా రావుపల్లిలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతుండగా మహిళలు రుణమాఫీపై ప్రశ్నించారు. త్వరలోనే చేస్తామని ఆయనదాటవేత సమాధానం ఇచ్చారు.
- రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో డబుల్ రోడ్డు విస్తరణలో 24 మంది ఇండ్లు కోల్పోగా, వారిలో ఏడుగురికే పరిహారం వచ్చింది. మిగిలిన 17 మంది పేర్లు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలోలేకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సమాధానం చెప్పలేక దాటవేసే ప్రయత్నం చేశారు. అదనపు కలక్టర్ ఖీమ్యానాయక్ తోనూ స్థానికులు వాగ్వాదానికి దిగడంతో ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు.
- జగిత్యాల జిల్లా బట్టపల్లిలో ఆత్మీయ భరోసాలో ఒక్క కుటుంబానికి చెందిన వారి పేర్లే అధికంగా ఉన్నాయని కూలీలు అభ్యంతరం వ్యక్తం చేశారు.
- నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం ఉడిమిళ్ల గ్రామసభలో ప్రభుత్వ పథకాల్లో చెంచులు, మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని, ప్రభుత్వం తయారు చేసిన లిస్టులో మాదిగ వర్గానికి చెందిన ఒక్క పేరు కూడా లేకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు.

# గ్రామసభల్లో గొడవలు బీఆర్ఎస్ చేయించినవే

- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆవేదన
- బీఆర్ఎస్ చేతకాని తనం వల్లే సమస్యలని నిర్వేదం
- గతంలో ఎమ్మెల్యేలు చెప్పిన వాళ్లకే పథకాలు
- ఏ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు
- పదేళ్ల తర్వాత గ్రామసభలు జరగడం గర్వంగా ఉంది
- అర్హులందరికి రేషన్‌కార్డులు, ఇతర పథకాలిస్తాం..



బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :

లబ్ధిదారుల ఎంపిక కోసం జరుగుతున్న గ్రామ సభలలో గొడవలు చేయిస్తున్నది బీఆర్ఎస్ పార్టీయే నంటూ మంత్రి సీతక్క ఆగ్రహించారు. పదేళ్ల తర్వాత గ్రామ సభలు జరుగుతుండటంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని గ్రామ సభల్లోనే అర్హులని గుర్తిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ లో ఆమె మీడియాతో మాట్లాడుతూ, నిన్న మొత్తం 3410 గ్రామాల్లో గ్రామసభలు జరిగాయని కేవలం 142 గ్రామాల్లోని ఆందోళనలు జరిగాయని స్వయంగా బీఆర్ఎస్ పత్రికలోనే చెప్పారన్నారు. అంటే కేవలం నాలుగు శాతం గ్రామాల్లోనే కొంత గొడవ జరిగిందని, అది కూడా టీఆర్ఎస్ వాళ్ళు ఉద్దేశపూర్వకంగా చేశారని ఆరోపించారు. అంటే 96 శాతం గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో గ్రామసభలు జరిగినట్టు స్పష్టమవుతుందన్నారు.

**గతంలో ఎమ్మెల్యేలు చెప్పిన వాళ్ళకే పథకాలు**

గతంలో ఎమ్మెల్యేలు చెప్పిన వాళ్ళకే పథకాలు వచ్చేవని విమర్శించారు. ఫామ్ హౌస్‌లో, ఎమ్మెల్యేలు ఇండ్లలో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేశారని కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామ సభల్లోనే ప్రజల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.
ఏ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు ప్రజాస్వామ్యబద్ధంగా లబ్ధిదారులను గుర్తిస్తుంటే కావాలని టీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఓట్లప్పుడే పథకాలు అరకొరగా ఇచ్చేవారన్నారు కానీ ప్రజా అవసరాలు, ఆర్థిక వనరులను బట్టి పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. పదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని అందుకే ఉద్దేశపూర్వకంగా బీఆర్ఎస్ గొడవలు చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్ మాటలు నమ్మి కొందరు సమగ్ర ఇంటిటి సర్వేలో పాల్గొనలేదని ఇప్పుడు వాళ్ళకి పథకాలు రావనే ఆందోళన ఉందన్నారు. ఏ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్నామని స్పష్టం చేశారు.

**బీఆర్ఎస్ చేత కానితనం వల్లే సమస్యలు..**

గ్రామ సభల్లో కూడా దరఖాస్తులు తీసుకుంటున్నామన్నారు. బీఆర్ఎస్ చేత కానితనం వల్లే సమస్యలు వస్తున్నాయన్నారు. పది సంవత్సరాల్లో అన్నీ సాఫీగా చేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు అని ప్రశ్నించారు. వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు రైతుబంధు ఇచ్చారని కానీ రెక్కల కష్టాన్ని నమ్ముకున్న కూలీలకు ఎలాంటి సహాయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇతర పథకాలు ఇస్తామని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ హయాంలో అద్భుతాలు ఏమి జరగలేదన్నారు. బెలూన్ లాగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఒకే సారి అమాంతంపైకి రాలేదన్నారు. టీఆర్ఎస్ పాలనకు ముందు కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందలేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసి , ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహించి తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ బాటలు వేసిందని చెప్పుకొచ్చారు. మంచిని తమ ఖాతాల్లో, చెడును మంది ఖాతాల్లో వేయడం టీఆర్ఎస్‌కు అలవాటు అంటూ మంత్రి తీవ్ర స్థాయిలో ధ్వ జమెత్తారు.

**అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇతర పథకాలు ఇస్తాం!**

గ్రామ సభల్లో కూడా దరఖాస్తులు తీసుకుంటున్నామన్నారు. బీఆర్ఎస్ చేత కానితనం వల్లే సమస్యలు వస్తున్నాయన్నారు. పది సంవత్సరాల్లో అన్నీ సాఫీగా చేస్తే ఇన్ని సమస్యలు ఎందుకు అని ప్రశ్నించారు. వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు రైతుబంధు ఇచ్చారని కానీ రెక్కల కష్టాన్ని నమ్ముకున్న కూలీలకు ఎలాంటి సహాయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇతర పథకాలు ఇస్తామని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ హయాంలో అద్భుతాలు ఏమి జరగలేదన్నారు. బెలూన్ లాగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఒకే సారి అమాంతంపైకి రాలేదన్నారు. టీఆర్ఎస్ పాలనకు ముందు కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందలేదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసి , ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహించి.. తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ బాటలు వేసిందని చెప్పుకొచ్చారు. మంచిని తమ ఖాతాల్లో, చెడును మంది ఖాతాల్లో వేయడం టీఆర్ఎస్‌కు అలవాటు అంటూ మంత్రి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం 23-1-2025





## చింతల, మర్రిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 22.**

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, చింతల, మర్రిపాలెం గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం పోలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ. గ్రామాలలో గిరిజన రైతులు సాగు చేసిన మినుము, జొన్న, మిరప, పంటలను పరిశీలించామన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఫార్మర్ రిజిస్టర్ ద్వారా ప్రతి రైతుకు గుర్తింపు కార్డులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ర బి కాలంలో సాగు చేసిన పంటలకు ఈ పంట నమో చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ, పరిపూర్ణ, వి. హెచ్. ఎ. నీలా నాయక్, ఏ.పీ. సీ.ఎన్.ఎఫ్. సిబ్బంది, గిరిజన రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు గ్రామానికి చెందిన, దొండేటి. నాగేశ్వర్ రెడ్డికి ప్రకాశం జిల్లా ఐ టీ వింగ్ అధ్యక్షుడిగా నియమకం



**పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 22.**

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఆదేశాల మేరకు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసన సభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్, ఆశీస్సులతో పెద్ద దోర్నాల మండలం, కొత్తూరు గ్రామమునకు చెందిన దొండేటి. నాగేశ్వర్ రెడ్డి ని ప్రకాశం జిల్లా ఐ టీ వింగ్ విభాగం అధ్యక్షుడిగా పార్టీ కేంద్ర కార్యాలయం, నుండి దొండేటి. నాగేశ్వర్ రెడ్డి నియమించింది.నియమించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నన్ను ప్రకాశం జిల్లా ఐటీ వింగ్ విభాగం అధ్యక్షుడిగా నియమించినందుకు నా సాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు నేను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నీ నమ్ముకొని పనిచేస్తున్న అన్నారు. నమ్ముకున్న ప్రతి ఒక్కరికి సేవ చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు.

## ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు కోసం గత ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని వారు ఈ గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం తాడ్వాయి మండలం బ్రహ్మీజీవాడ గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఇట్టి పథకాలలో అర్హత కలిగిన వారి పేర్లు రానివారు దరఖాస్తులు ఆయా కౌంటర్ లలో సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తులు తీసుకోవడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామ సభల్లోనే కాకుండా ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రజాపాలన కౌంటర్ లో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. ఇపుడు సమర్పిస్తున్న దరఖాస్తుల పై పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభల్లో చదివిన జాబితాలపై అభ్యంతరాలు, ఆక్షేపణలు, చేర్పులు ఉంటే పూర్తివివరాలు గ్రామ సభలో తెలియజేయవచ్చని తెలిపారు. అనంతరం వివిధ పథకాల కోసం ఏర్పాటుచేసిన కౌంటర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి రాజారాం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ సాజిద్ అలీ, పంచాయతీ కార్యదర్శి రేణుక, వ్యవసాయ అధికారి నర్సింలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ప్రజాపాలన కార్యక్రమం క్రింద లబ్ది చేకూర్చడం జరుగుతుంది

**బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**



అర్హులైన వారందరికీ ప్రజాపాలన కార్యక్రమం క్రింద లబ్దిచేకూర్చడం జరుగుతుందని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. బుధవారం బాన్సువాడ మున్సిపల్ వార్డ్ నెం. 8,9,10,11 లలో జరిగిన వార్డు సభల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను వార్డు, గ్రామ సభల్లో చదివి వినిపించడం జరుగుతుందని, అట్టి జాబితాలో పేర్లు లేనటువంటి వారు, కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు వార్డు, గ్రామ సభల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో సమర్పించవచ్చు అని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం దరఖాస్తు సమర్పించనీ వారు ఆ తదుపరి మున్సిపల్ కార్యాలయంలో గానీ, ఎంపీడీఓ కార్యాలయంలో గాని సమర్పించవచ్చు అని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. వార్డు, గ్రామ సభల్లో చదివిన జాబితాల్లో అనర్హులు ఉంటే తెలియజేయాలని, అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే పూర్తి వివరాలు తెలియజేయాలని తెలిపారు.ఆయా సభల్లో మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయం, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి

- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందవద్దు
- దరఖాస్తులు సమర్పణ కు చివరి తేదీ ఏమీ లేదు,అపోహలు, తప్పుడు వార్తలు నమ్మవద్దు
- గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదు, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమే
- గ్రామ సభల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు, సి.ఎస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలని, పథకాలకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

మంగళవారం రాత్రి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి గ్రామ సభల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, 4 నూతన పథకాల అమలు కోసం నేడు గ్రామ సభలు ప్రారంభించి రాష్ట్రంలో మొదటి రోజు 4938 గ్రామ/వార్డు సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామ సభలలో ప్రదర్శించిన పథకాల అర్హుల ప్రాథమిక జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా స్వీకరించి విచారణ చేపట్టాలని, అనర్హులుగా తేలితే జాబితా నుంచి తొలగించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదని, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమేనని ప్రజలకు తెలియజేయాలని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు తీసుకుంటామని విచారించి అర్హులకు తప్పనిసరిగా పథకాలు అందిస్తామని ప్రజలకు స్పష్టంగా అధికారులు తెలుపాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,లి ఇందిరమ్మ ఇండ్ల సర్వే అనంతరం ఇండ్లు లేని దాదాపు 30 లక్షలమంది అర్హులను గుర్తించి వివరాలు జిల్లాలకు పంపామని, వీరిలో ఇంటి స్థలం ఉన్నవారిలో ప్రాధాన్యత క్రమం లో నిరుపేదలను మొదటి విడత కింద తీసుకొని ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో 145 గ్రామ సభలు, 23 వార్డు సభలు జరిగాయని తెలిపారు. ఆయా సభల్లో 293 రైతు భరోసా, 2407 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 7546 రేషన్ కార్డులు, 3541 ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన రెండవ రోజు 11వ,16వ,9వ వార్డ్ లో జరిగిన కార్యక్రమం

**అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలి**

**అర్హుల జాబితాలో పేరు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి**

**మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**

వేములవాడ పట్టణ పలు వార్డులో జరిగిన వార్డు సభలలో మున్సిపల్ చైర్ పర్సన్ పర్యటించి వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేయాలని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అదే విధంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అన్ని వార్డులలో ప్రజలు చాలావరకు దరఖాస్తులు సమర్పించారని సమర్పించిన వారిలో కొంతమంది పేర్లే అర్హుల జాబితా లో వచ్చాయని అర్హులై పేర్లు రాని వారి దరఖాస్తులను కూడా పరిశీలించి న్యాయం జరిగేలా చూడాలని



వారన్నారు దరఖాస్తు చేసుకొని వారి కోసం కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని అదేవిధంగా వార్డులలో నివసిస్తున్న ప్రజలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇళ్లు కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని గతంలో మన వేములవాడ పట్టణంలో 800 వందల డబుల్ బెడ్ రూమ్ ల ఇలా నిర్మాణం కోసం 12 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని ఈ స్థలంలో డబుల్ బెడ్ రూమ్ లో ఇల్లు నిర్మించి అర్హులైన పేద ప్రజలకు అందించాలని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసే రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పిస్తున్నారని అదేవిధంగా పట్టణ ప్రాంతంలో పనిచేస్తున్న రైతు కూలీలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పట్టణ రైతు కూలీలకు కూడా కల్పించాలని మరి కొంతమందికే కొత్త రేషన్ కార్డులు వచ్చాయని కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు చాలా వరకు దరఖాస్తులు సమర్పించారని రాని వారి దరఖాస్తులను కూడా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందించాలని ఆధార్ కార్డు ఎలా ఉందో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి రేషన్ కార్డు కూడా అలానే అందించాలని అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందుకుంటే ప్రజల తరఫున పోరాడుతామని వారన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్ వైస్ చైర్మన్ బింగి మహేష్ గౌరవ వార్డు కౌన్సిలర్లు వార్డు స్పెషల్ ఆఫీసర్లు మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు వార్డ్ నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ టాలెంటెడ్ పురస్కార్ అవార్డు గ్రహీత ముసిని అంజిబాబు

**వ్యాపారవేత్తగా రియల్ ఎస్టేట్ వ్యాపారిగా జర్నలిస్టుగా యూట్యూబ్ ఫోక్ యాక్టర్‌గా రాణింపు**

**అవార్డు తో మరింత బాధ్యత పెరిగింది**

**కేశవ కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అవార్డు**

**శిహాన్ కేశవ్ గౌడ్ మల్లాయి పారు తో అవార్డు సంతోషంగా ఉంది**

**ఆయుష్మ కరాటే అకాడమీ మట్టి లోని మాణిక్యాలను వెలికితీస్తుంది**

**కరాటే అంటే చైతన్య మాస్టర్ చైతన్య అంటే కరాటే లా ప్రాచుర్యం**



**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన ఆయుష్మ అకాడమీ చైతన్య మాస్టర్ సహకారంతో ఇంటర్నేషనల్ మల్టీ టాలెంటెడ్ పురస్కార్ అవార్డును మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ వారు అందించిన అవార్డు పట్ల పట్టణానికి చెందిన ఫోక్ యాక్టర్ ముసిని అంజిబాబు మాట్లాడుతూ తనకు మల్టీ టాలెంటెడ్ పురస్కార్ అవార్డు అందించిన కరాటే మాస్టర్స్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆయా రంగాలలో పనిచేస్తున్న టాలెంట్ ఉన్న వారిని గుర్తించడం ఇలాంటి అవార్డును అందజేయడం శుభ సూచకమని తెలిపారు.

## హత్య కేసును చేధించిన పోలీసులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

ఈనెల తేదీ 19.01.2025 రోజు ఉదయం రామారెడ్డి పిఎస్ పరిధిలోని అన్నారం గ్రామంలో ఒక మగ వ్యక్తి అతడి ఇంట్లో అనుమానాస్పద స్థితిలో చనిపోయినాడు అని సమాచారం రాగా రామారెడ్డి పోలీస్ స్టేషన్ పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించగా మృతుడు అన్నారం గ్రామానికి చెందిన పొక్కిలి రవి ( 41 ) ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చెప్పినట్లు గుర్తించి కేసు నమోదు చేసుకోవడం జరిగిందని ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. బుధవారం కామారెడ్డి రూరల్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామారెడ్డి పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కేసులో కామారెడ్డి ఎస్పీ ఉత్తర్వుల మేరకు, ఏఎస్పి కామారెడ్డి టీమ్ ను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతంగా చేసి అయిదుగురు నిందితులను పట్టుకొని విచారించగా వారు చేసిన నేరమును ఒప్పుకున్నారు. మృతుని అన్న పొక్కిలి కిష్టయ్య భూ తగదాల విషయంలో కిరాయి అంతకుల ను తీసుకొని హత్య చేసినట్లు వారు తాము జరిపిన విచారణలో ఒప్పుకున్నట్లు ఆమె తెలిపారు. అట్టి అయిదుగురు నిందితులను బుధవారం అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక సుత్తె, ఒక కర్ర, రెండు మోటార్ సైకిల్ లు, ఒక గొలుసు, 5 ఫోన్ లు 15వేల రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందితుల వివరములు: రామారెడ్డి మండలం, అన్నారం గ్రామానికి చెందిన మృతుని అన్న పొక్కిలి కిష్టయ్య , అదే గ్రామానికి చెందిన పొక్కిలి కిషన్, కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన షేక్ ఆఫీజ్, మెదక్ జిల్లా రామాయంపట మండలం ఝాన్సిలింగాపూర్ గ్రామం, ప్రస్తుత నివాసం దోమకొండ కు చెందిన ( చాకలి ) నర్సోల్ల రాకేశ్, అన్నారం గ్రామానికి చెందిన పొక్కిలి సత్తెవ్వ నిందితులనీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో పాల్గొని మర్డర్ కేసుని చేదించిన కామారెడ్డి రూరల్ సి.ఐ. ఏస్.రామన్, రామారెడ్డి ఎస్సై వై.నరేష్, ఏ ఎస్ కే.రవీందర్ , క్రైమ్ టీం సిబ్బంది రవికిరణ్, సాయిలు, రాజు, బి. రమేశ్ లను జిల్లా ఎస్పీ, కామారెడ్డి సబ్ డివిజనల్ పోలీసు అధికారి చైతన్య రెడ్డి అభినందించరు.

# మెదక్ న్యాయ సేవ అధికార సంస్థలో స్టెనో టైపిస్ట్ పోస్టులకు 25న వ్రాత పరీక్ష

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. లక్ష్మీ శారద

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 22:**
మెదక్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి,జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ,చైర్ పర్సన్ కం పి.లక్ష్మీ శారద జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మెదక్ నందు ఖాళీగా ఉన్న స్టేనో - టైపిస్ట్,రికార్డు అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయుటకు గాను వ్రాత పరీక్ష 25.01.2025 నాడు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.00 వరకు నిర్వహణ కొరకు హాల్ టికెట్ జారి చేశారు, అభ్యర్థులు యొక్క జాబితా ఆన్లైన్ లో పొందపర్చనైనది,జాబితాలో ఉన్నవారిలో అభ్యర్థులు ఎవరికైనా హాల్ టికెట్ పోస్ట ద్వారా అందనిచో,తేదీ 24.01.2025 నాడు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యాలయం,మెదక్ నందు అభ్యర్థులు తమ యొక్క ఫోటో మరియు ఏదైనా గుర్తింపు కార్డు చూపించి హాల్ టికెట్ జిరాక్స్ కాపీని తీసుకోగలరు.అని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి తెలియచేసారు.

# కామారెడ్డి మాస్టర్ ప్లాన్ రద్దుకు కృషి చేస్తాం

### మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**



అధైర్యపడవద్దు.. రైతన్నలకు అండగా ఉంటాం మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ నేను కూడా రైతు బిడ్డని నా వంతు రైతన్నలకు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ యొక్క మాస్టర్ ప్లాన్ రద్దు విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు వద్దకు వెళ్లి మాస్టారు ప్లాన్ రద్దు చేయిస్తాం అని తెలియచేసారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన,కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, రైతన్నలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో కార్యక్రమంలో పాల్గొన్న నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణరావు ఠాకూర్



**నీలగిరి వార్త నాగిరెడ్డిపేట్:-**
నాగిరెడ్డిపేట్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మేడం ఎంపీడీవో ప్రభాకర్ చారి మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆర్ ఐ మహమ్మద్ గ్రామపంచాయతీ సెక్రెటరీ కార్తిక్ ఇందిరమ్మ ఇండ్లు అర్హుల పేర్లు వినిపించడం జరిగింది రైతు భరోసా లేనివారు అప్లై చేసుకోవడం జరిగింది ఆత్మీయ బంధు శాంక్షన్ అయిన పేర్లు లబ్ధిదారులకు చదివి వినిపించడం జరిగింది కొత్తగా రేషన్ కార్డులు వచ్చిన వారికి లిస్టు చదివి వినిపించడం జరిగింది గ్రామస్తులకు తెలియజేశారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ ఠాగూర్ మాట్లాడుతూ ఎవరు ఆ ధైర్య పడొద్దు అందరికీ ఆర్ గ్యారంటీల పథకాలు అందేలా కృషి చేస్తామని మాట్లాడడం జరిగింది కోఆర్డినేటర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగేశ్వర్ నరసింహారెడ్డి ఇందిరమ్మ కమిటీ మన్నె వెంకట్ శ్రీనివాస్ గౌడ్ మన్నె మల్లేశం బోయిని హనుమాన్లు మరియు విలేజ్ నాయకులు సాయ గౌడ్ మేకల నరసింహులు మ్యాదరి ప్రవీణ్ మైనార్టీ అధ్యక్షులు షకీల్ గుమస్తా రమేష్ గురుకుల రాము వెంకట్ రాములు యాదగిరి భీమయ్య సోషల్ మీడియా ఇంచార్జ్ శీను నాగిరెడ్డిపేట గ్రామ ప్రజలు మదన్మోహన్ ధన్యవాదాలు తెలియజేశారు.

# పిల్లలు వాహనం నడిపితే తల్లిదండ్రులకు శిక్ష ..జిల్లా రావాణా అధికారి వి.లక్ష్మన్



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**
జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవం సడక్ సురక్షా అభియాన్-జాగ్రత్త ను పురస్కరించుకొని బుదవారం రోజున రాజన్నసిరిసిల్లా జిల్లా ఎల్లారెడ్డిపేట మండలము రాచర్ల బొప్పాపూర్ గ్రామములో జ్ఞనదీప్ హైస్కూల్ నందు పదనాలుగు వందల ఏనభై మంది విద్యార్తి పిల్లలతో ట్రాఫిక్ నియమాలు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమము నిర్వహించారు ఇందులో రాజన్న సిరిసిల్లా జిల్లా రవాణాశాఖ సిబ్బంది జిల్లా అధికారి వి.లక్ష్మన్ మాట్లాడుతూ విద్యార్థులు ఆడే ప్రతీఆటలో నియమ నిబంధనలు ఉన్నట్టే డ్రైవింగ్ చేసేప్పుడు కూడా చాలా నిబంధనలు ఉంటాయి అన్నారు ఈ కార్యక్రమానికి తెలంగాణ ఇనిస్టుట్ అఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ స్కిల్స్ టిఐడిఇస్ రాజన్న సిరిసిల్లా ప్రిన్సిపల్ దొరయ్ మురుగన్ పాల్గొని పిల్లలకు డ్రైవింగ్ ఎవరు చేయాలి ఎలా చేయాలి నియమాలు శిక్ష ల గురించి తెలిపారు పిల్లలు పద్దెనిమిది సంవత్సరాలు నిండిన పిదప ట్రైనింగ్ ఇనిస్ట్యూట్ నందు ట్రైనింగ్ తీసుకోని లైసెన్స్ తీసుకోని డ్రైవింగ్ చేయాలని సూచించారు మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీదర్ మాట్లాడుతూ పాఠశాల వాహనాల డ్రైవర్లకు బస్సు నడిపే సమయములో తప్పకుండ సహాయక వ్యక్తి ఆధ్వర్యములో బస్సు నడపాలని తాగి డ్రైవింగ్ చేయొద్దని మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడుపొద్దని తెలిపారు విద్యార్థులతో మాట్లాడుతూ మీరు డ్రైవింగ్ చేస్తే మీ తల్లిదండ్రులకు శిక్ష పడుతుందని మీకు పద్దెనిమిది సంవత్సరాలు నిండిన తరువాతనే డ్రైవింగ్ నేర్చుకోవాలని తెలిపారు చదువుకునే సమయం చదువుకోసం మిగతా స్కిల్స్ మీద శ్రద్ద వహించాలన్నారు అనంతరం పిల్లలందరికి పళ్లు పంపిణి చేశారు ఆరువందల మంది విద్యార్థులతో పట్టణములో గొల్లపల్లి బస్టాప్ వరకు స్కాట్ విద్యార్థులతో భారీ ప్రమాదాలు నివారించాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు అనంతరం విద్యార్థులతో సహాయక మోటారు వాహన తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ వాహనములు నడపమని దైవసాక్షిగా ప్రతిజ్ఞ చేపించారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ సిబ్బందికి కృత్షతలు తెలిపారు.

# రోడ్డు భద్రత మహోత్సవాలతో జూనియర్ కళాశాల నుండి రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి




**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 22:**
మెదక్ జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పాలని రోడ్డు భద్రత ర్యాలీ మహోత్సవాలను జిల్లా రవాణా శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు.రోడ్ భద్రత అనేది అందరి సమిష్టి బాధ్యత ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో మెదక్ జూనియర్ కళాశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.అనంతరం ర్యాలిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ,ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్ భద్రత నియమాలు సంబంధించి ప్లాకార్డులు పట్టుకుని జూనియర్ కళాశాల నుండి రాందాస్ చౌరస్తా వరకు భారీ ర్యాలీలో పాల్గొన్నారు.
విద్యార్థినీ విద్యార్థులు ప్రమాదాల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై "ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రమాదాలను అరికట్టండి" "హెల్మెంట్ ధరించడం మన ప్రాణానికి ఎంతో రక్షణ" విద్యార్థినీ విద్యార్థుల నినాదాలతో పుర వీధులు మారుమోగాయి. ర్యాలీ ప్రజల్లో చైతన్య దిశగా కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలి.ప్రాణం చాలా విలువైనదని రోడ్ భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మోటార్ సైకిల్ మీద ప్రయాణిచ్చే ప్రతి ఒక్కరు తప్పకుండ హెల్మెట్ ను ధరించాలని,మద్యం సేవించి వాహనం నడపరాదని,ఓవర్ స్పీడింగ్,ఓవర్ టేకింగ్ చెయ్యరాదని చెప్పారు. తల్లితండ్రుల చేతుల్లో విద్యార్థుల భవిషత్తు ఉంటుందని అన్నారు.మీ తల్లిదండ్రులకు బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని విద్యార్థులు చెప్పాలని కోరారు. రోడ్ భద్రత నియమాలు ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి వివిధ పాఠ్యాంశంగా చేర్చారని చెప్పారు.ట్రాఫిక్ రూల్స్ ప్రకారం కచ్చితంగా లెఫ్ట్ సైడ్ నుండి వెళ్ళాలని కోరారు. వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్ పాటించకుండా జంప్ చేస్తున్నారని దానీ వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు.సినిమాలో మాదిరిగా యువకులు స్ట%శీ%ట్స్ వేస్తూ బైక్ విన్యాసాలు చేయద్దు అన్నారు.సినిమా కేవలం వినోదం కోసమేనని భావించాలనిచెప్పారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యుద్ధంలో మరణించిన దానీ కంటే కూడా రోడ్ ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య ఎక్కువ ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.స్టూడెంట్ లైఫ్ నుండి రోడ్ భద్రత నియమాలు పాటించాలని కోరారు.రోడ్ ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే హాస్పిటల్కు తరలించాలని కోరారు. విద్యార్థినీ,విద్యార్థులు స్కూల్లో పాఠాలు నేర్చుకునేటప్పుడే రోడ్డు భద్రత నియమాలు నేర్చుకోవాలని కోరారు.
పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాల కోసం అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా 20% మరణాలు జిల్లాలో తగ్గాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్. వెంకటస్వామి,ఆర్ అండ్ బి, ఈ,ఈ,సర్దార్ సింగ్,డీఎస్పీ ప్రసన్నకుమార్, ఎం.ఈ.ఓ నీలకంఠం,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీలేఖ,శ్రీనివాస్, పట్టణ సిఐ నాగరాజు, సంబంధిత అధికారులు, సిబ్బందితో పాటు విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:జనవరి 22:**
మెదక్ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం 2 వ రోజు నర్సాపూర్ మున్సిపాలిటీ ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పధాకలకు జనవరి 26 న ప్రారంభించు కోవడం శుభపరిణామంగా పేర్కొన్నారు. వ్యవసాయ యోగ్యం గల భూములకు రైతు భరోసా అందించడం జరుగుతుందని,అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాలని ప్రభుత్వ దృఢ నిశ్చయంతో ఉందని తెలిపారు ఎవరు అధైర్య పడవలసిన పనిలేదని భరోసా కల్పించారు రేషన్ కార్డుల విషయంలో సర్వే ఆధారంగా నివేదికలు తీసుకోవడం జరిగిందని,రేషన్ కార్డ్స్ కుటుంబ సభ్యుల పేర్లు చేర్పుల కొరకు గతంలో మీ సేవలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్లు 100% రేషన్ కార్డులు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామ న్నారు.నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామ న్నారు.పక్కాఇండ్ల లేని వారికి కేటగిరి 1 కేటగిరి 2 గా విభజించి అర్హతను బట్టి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తామ న్నారు.మొదటి రోజు నిర్వహించిన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించ డం పట్ల భాగస్వాములైన యంత్రాంగాన్ని,పాల్గొన్న ప్రజలను అభినందించారు.
మిగిలిన మూడు రోజులు ఇదే స్ఫూర్తితో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ముందస్తు రూపొందించిన గ్రామసభల షెడ్యూల్ ప్రకారం పక్కాగా నిర్వహించాలని సూచించారు. గ్రామసభలు ప్రారంభానికి సందేశం చదివి వినిపించాలని ఆదేశించారు. గ్రామసభల్లో అర్హులైన వారి నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరిస్తున్నట్లు తెలిపారు.ఈ గ్రామసభలు నిర్వహణ ద్వారా అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.గ్రామసభలకు ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఆహ్వానించాలని సూచించా రు.గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రతి ఒక్కరికీ తెలియాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్,వైస్ చైర్మన్ నయీముద్దీన్,సంబంధిత ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 22):**
ఇతరుల అజాగ్రత్తను గమనిస్తూ రోడ్డుపై వాహనాలు జాగ్రత్తగా నడపాలని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అన్నారు.జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలలో భాగంగా బుధవారం హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతపై పాఠశాల ప్రాంగణం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు చేపట్టిన ర్యాలీ కార్పొరేటర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోడ్లపై పలు జాగ్రత్తలు పాటించాలని, వాహనదారులు తప్పని సరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. అతివేగంగా వాహనం నడిపితే అదుపుతప్పి ప్రమాదానికి గురై అవకాశం ఉందని, రాంగ్ రూట్లో వాహనం నడపటం , మైనర్ ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం చేయరాదన్నారు, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను, స్కూల్ పిల్లలను గాని తరలించరాదన్నారు.రోడ్డు భద్రత నియమా నిబంధనలు పాటించకపోవడంతో ప్రతి సంవత్సరం చాలామంది వాహనదారులు ప్రమాదాల బారినపడి, ప్రాణాలు కోల్పోతున్నారని కావున వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహిస్తూ భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యాలు చేరుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మోటార్ ట్రాన్స్ పోర్ట్ ఇన్స్పెక్టర్ అనుషా, ఎస్సైలు, బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పొరంద మహేష్,డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకులకు రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్ ఆది శ్రీనివాస్ ఫోటోలకు పాలాభిషేకం

### రేషన్ కార్డులు ఇందిర మైండ్లు రైతు భరోసా ఇందిరా ఆత్మీయ భరోసా పథకాలు అందించిన గొప్ప నాయకులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**
వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రైతు భరోసా ఇందిరా ఆత్మీయ భరోసా పథకాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే పథకాలని ఈ పథకాలు అమలు చేసిన సిఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరి కూడా ఇందిరమ్మ



ఇల్లు గాని రేషన్ కార్డులు గాని ఇవ్వని ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని వారన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం 13 నెలల్లో ప్రతి పేదవాడికి అందవలసినటువంటి రేషన్ కార్డులు గాని ఇందిరమ్మ ఇల్లు గాని అందాలని గొప్ప నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందే విధంగా స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవ తీసుకొని అందరికీ అందే విధంగా చేస్తారని వారన్నారు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతి పథకం పేదవాడికి అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని వారన్నారు ఈ ప్రభుత్వం మీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కోరుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి ప్రతి ఒక్కరిని గెలిపించవలసిందిగా వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్. బత్తిని ఎల్లా గౌడ్ బీసీ సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం బొడ్డు రాములు మైనార్టీ సెల్ ఆదిల్ పాషా ఎడపల్లి అనిల్ దానే కొమురయ్య చిలుక ప్రభాకర్ హరినందన్ రెడ్డి జైపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అశీల శేఖర్ నరేష్ చింతపంటి రాజు నరసయ్య ఎల్లయ్య శ్రీకాంతు రాజు రమణారెడ్డి గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముంబై అంతర్జాతీయ మారతాన్ పోటీల్లో ప్రతిభ రవాణా శాఖ హెూంగార్డ్ అశోక్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
టాటా సంస్థ నిర్వహించిన ముంబై అంతర్జాతీయ మారతాన్ పోటిల్లో నాల్గొవ స్థానంలో నిలిచి ప్రతిభ కనపరిచిన రవాణా శాఖ హెూంగార్డ్ అశోక్ ని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ క్యాంపు కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి సమక్షంలో అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి కె.శ్రీనివాస్ రెడ్డి, హెూంగార్డ్ అశోక్ గుగ్గిళం ని ఉద్దేశిస్తూ పదుల సంఖ్యలో అంతర్జాతీయ మారతాన్లో మరియు అథ్లెటిక్స్ పోటిల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన తనని హెూంగార్డ్ నుంచి సూపర్ న్యూమేరి ద్వారా కానిస్టేబుల్గా ఉన్నతి కల్పించటానికి ఉన్న అవకాశాలని పరిశీలించాలి అని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.తనని ఎల్లవేళలా వెన్నుతట్టి ప్రోత్సహించిన



కె.శ్రీనివాస్ రెడ్డి కి, రవాణా శాఖ సిబ్బందికి మరియు తన ప్రతిభ ని గుర్తించి అభినందించిన కామారెడ్డి కలెక్టర్ కి అశోక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు ఈ ఉత్సాహంతో మరిన్ని విజయాలు సాధించటానికి ప్రయత్నిస్తా అని తెలిపారు.

# సెస్ సిబ్బంది విద్యుత్ మరమ్మతులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో సెస్ ఏఈ సిద్ధార్థ్ ఆదేశాల మేరకు శివరాత్రి సందర్భంగా ముందస్తు పనులలో భాగంగా విద్యుత్ మరమ్మతులు చేపట్టారు. దీంతో ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు భగవంతరావునగర్ భీమేశ్వర ఆలయం బద్ది పోచమ్మ పోలీస్ స్టేషన్ అంబేద్కర్ విగ్రహం ఏరియా లలో సెస్ సిబ్బంది విద్యుత్తు తీగలకు అంతరాయం ఏర్పడుతున్న వాటిని తొలగిస్తూ మరమ్మత్తులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సెస్ లైన్ ఇన్స్పెక్టర్లు లైన్ మెన్ లు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## సముద్రాల కొమురయ్య మరణ వార్త తెలుసుకొని ఆ కుటుంబాన్ని ఓదార్చిన పగడాల కాళిప్రసాద్ రావు



**కూకట్ పల్లి జనవరి 22 నీలగిరి వార్త**
గూడెప్పాడ్ గ్రామానికి చెందిన వంగర వసంత మరియు సముద్రాల కొమరయ్య ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందడంతో మరణ వార్త తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ఎం ఎల్ ఎ డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి జిల్లా కార్యదర్శి కూతురు రాజు మాజీ ఎంపీటీసీ బయ్య రమ రాజు మాజీ మండలాధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి సునీల్ రెడ్డి బలవంతుల శ్రీకాంత్ బండి శ్రావణ్ కుమార్ ప్రదీప్ రెడ్డి పోరెడ్డి సమ్మిరెడ్డి , రేమిడి కార్తీక్ రెడ్డి , బలభద్ర భిక్షపతి బలబద్ర సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులకు మరొక అవకాశం వినియోగించుకోండి: పిట్టల రాజ్ కుమార్



**కూకట్ పల్లి జనవరి 22 నీలగిరి వార్త**
కొత్త రేషన్ కార్డులకు ఇందిరమ్మ ఇండ్లకు మరో అవకాశం ఉందని అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి పిట్టల రాజ్ కుమార్ కోరారు. రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లు గాని మిస్ అయితే లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంది. అని ఆయన అన్నారు. కాబట్టి నీరుకుళ్ళ గ్రామం కు చెందిన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగలరని ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆత్మకూర్ మండల కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి పిట్టల రాజకుమార్ అన్నారు.

## త్వరలో అందుబాటులోకి హయత్ నగర్ నూతన బార్ అసోసియేషన్ భవనం :బొడ్డు బిక్షపతి గౌడ్



**హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 22):**
హయత్ నగర్ కోర్టు సముదాయం లో నూతనంగా నిర్మించిన బార్ అసోసియేషన్ భవనం ను న్యాయవాదుల పరస్పర సహకార సంఘ%శీ% సంచాలకులు బాచిరెడ్డి శాయిరెడ్డి, పూర్వ సంచాలకురాలు బర్ల సునీత తో కలిసి బుధవారం సందర్శించారు. బార్ అసోసియేషన్ నిర్మాణం పనులను పరిశీలించారు. భవన నిర్మాణ పనులు పూర్తి కావడంతో, ఈ విషయాన్ని హైకోర్టు ప్రదాన న్యాయమూర్తి దృష్టికి తీసుక వెళ్లగా, వారు త్వరలో కోర్టు ను సందర్శించి నూతన బార్ అసోసియేషన్ హాల్ ను ప్రారంభిస్తామన్నారని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన బార్ అసోసియేషన్ హాల్ నిర్మాణానికి పూర్తి భాద్యత తీసుకొని సర్వ హంగులతో నిర్మించిన న్యాయవాదుల పరస్పర సహకార సంగమ్ అధ్యక్షులు పిల్లేరిశెట్టి శ్రీనాథ్, కార్యదర్శి తడకంటి శ్రీధర్ కోశాధికారి తొర్నాల గిరి లకి మరియు నిర్మాణ భాద్యతలు పూర్తిగా తన భుజాలపై వేసుకొని అద్భుతమైన నూతన బార్ అసోసియేషన్ హాల్ ను నిర్మించిన సంచాలకులు బాచిరెడ్డి శాయిరెడ్డి, పూర్వ సంచాలకులు బర్ల సునీత లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్, టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్ ,సంయుక్త కార్యదర్శి బండి నరేష్, గ్రంథాలయ కార్యదర్శి మేకల సతీష్, న్యాయవాది రాజవర్ధనరెడ్డి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి దైవ దర్శనం చేసుకున్న టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల గుప్తా



**నీలగిరి వార్త:-**
శ్రీశైలం పుణ్యక్షేత్రంలో మల్లికార్జున స్వామిని కుటుంబ సభ్యుల తో కలిసి దర్శించుకుని పురోహితులచే ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త . ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్-నిజామాబాద్-అదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ పర్యటన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
కరీంనగర్ పట్టణంలో మెదక్-నిజామాబాద్-అదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ (రిజైన్డ్) బుధవారం రోజు పర్యటనలో భాగంగా కరీం నగర్ టౌన్‌లో వున్న పలు పాఠశాలలో, కళాశాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి గా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయడం లో కృషి చేశానని తెలియజేయడం జరిగింది.
ఉద్యోగుల, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన 19 ఏళ్ల సర్వీస్ ను వదులుకొని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా మీ ముందుకు వస్తున్నానని, ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య ఒక కనెక్టింగ్ లింక్‌గా వుంటానని తెలియజేయడం జరిగింది. శాసన మండలిలో నిరుద్యోగుల గొంతుక నవుతానని.. మార్చ్ లో జరగబోయే శాసన మండలి ఎన్నికల్లో మీ వాడిగా ,మీ కుటుంబ సభ్యుడిగా నన్ను ఆశీర్వదించి గ్రాడ్యుయేట్



ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి నన్ను ఆశీర్వదించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాలల, కళాశాలల యాజమాన్యం ,స్టాఫ్ మరియు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## కామారెడ్డి రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణ పనులను కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల కామారెడ్డి సబ్ రిజిస్ట్రార్, మరియు కార్యాలయ సిబ్బంది , స్టాంప్ వెండర్లు తనని కలిశారని స్వంత భవనం లేక పాత రాజం పేట లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కార్యాల యంలో రిజిస్ట్రేషన్‌లు జరగటం వల్ల ప్రజలు ఇబ్బం దులకు గురి అవుతున్నారని తన దృష్టికి తీసు కువచ్చారని అన్నారు. ప్రజలకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని భవన నిర్మాణ పనులు వేగవంతం



అయ్యేలా చర్యలు తీసుకు న్నామని, స్థానికంగా వచ్చే ఫిబ్రవరి నెలలో స్వంత భవనంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలై ప్రజలకి ఇబ్బందులు తప్పుతాయని అన్నారు.

## అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు సంక్షేమ పథకాల అమలు

**రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**త్వరలో రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్ధిదారుడికి 6 కిలోల సన్నబియ్యం సరఫరా**



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**
రాష్ట్రంలోనే చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు, రైతులకు, రైతు కూలీలకు, నిరుద్యోగులకు , పేదలకు ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం స్వతంత్ర భారతదేశంలో మేలు చేయలేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సుమారు 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, గత 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఈ స్థాయిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కేవలం 40 వేల కార్డులు మాత్రం అందించారని అన్నారు.
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, గ్రామ సభలలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని కోరారు. జనవరి 26 నుంచి ప్రారంభించి అర్హత ప్రకారం రేషన్ కార్డులను అందరికీ జారీ చేస్తామని అన్నారు.
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రుద్రంగి గ్రామ ప్రజలు తమ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించాలని చేసిన కృషి ఫలితంగా తాను నేడు ఎమ్మెల్యే అయ్యానని అన్నారు.
జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రుద్రంగి మండల కేంద్రంలో ప్రాథమికంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 103 రైతు భరోసా క్రింద 1927 నూతన రేషన్ కార్డుల కోసం 802 ఇందిరమ్మ ఇండ్ల కోసం 1375 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. అనంతరం మంత్రులు కలికోట - సూరమ్మ ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేసి ప్రాజెక్ట్ పరిధిలోని భూములకు సాగునీటిని ఇవ్వాలని అధికారులను ఆదేశించారు మిగిలిన ఇతర పనులకు అన్ని నిధులను త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## బిల్డింగ్ మరియు కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా 3వ మహాసభ



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో టీఎస్ బిల్డింగ్ మరియు కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా 3వ మహాసభ ఫిబ్రవరి 21 న వేములవాడ లోని ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని ఈ సందర్భంగా బ్రిడ్జి వద్ద కరపత్రం ఆవిష్కరించుకోవడం జరిగింది ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ భవన నిర్మాణంలో పని చేస్తున్నటు వంటి సుతారి సెంట్రింగ్ వెల్డర్ ఎలక్ట్రిషన్ ఫ్లంబర్ వడ్రంగి బిల్డింగ్ రంగానికి సంబంధించిన అన్ని రకాల కార్మికులు ట్రాక్టర్ లేబర్ డ్రైవర్స్ అందరూ ఈ మహాసభకు విజయవంతం చేయాలని అన్నారు 55 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని ఆక్సిడెంట్ కు 10 లక్షల రూపాయలు సహజ మరణం 5 లక్షలు డెలివరీ 1 లక్ష మ్యారేజ్ 1 లక్ష ఇవ్వాలని థంబ్ సిస్టమ్ రద్దు చేయాలని ఆన్లైన్ రద్దు చేసి కార్మికులకు బెనిఫిట్స్ అందించాలని 1996 లో కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల జివో తీసుకువచ్చిన తరువాత రెన్యువల్ లేకున్నా కార్మికులకు బెనిఫిట్స్ అందించేదని కానీ బీజేపీ వచ్చిన తరువాత కార్మిక చట్టాలను ఎత్తివేసి జిఓలు అమలు పరచకుండా చేస్తోందని కార్మికుల పొట్టలు కొట్టే విధానాలు మానుకోవాలని భవన నిర్మాణ సంక్షేమ నిధిలో ఉన్న డబ్బులను ఇతర రంగాలకు వాడకుండా ఉండాలని కార్మికులకు మాత్రమే బెనిఫిట్స్ అందేలా చూడాలని అన్నారు.

## రహదారి భద్రత మాసోత్సవాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
రహదారి భద్రత మాసంవత్సరాల సందర్భంగా బుధవారం నాడు జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు మీద నడిచే పాదాచారులు వాహనాల రాకపోకలు గమనించి అప్రమత్తంగా వ్యవహారించాలి అని, ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులకి హెల్మెట్ నీ ధరించటం వాళ్ల అరికట్టగలిగే ప్రమాదల గురించి చైతన్య పరచాలి అని జిల్లా రవాణా శాఖ అధికారి కె. శ్రీనివాస రెడ్డి రవాణా శాఖ కార్యాలయంకి వచ్చిన అర్జీదారులని ఉద్దేశించి రహదారి భద్రత మాసోత్సవలలో భాగంగా ప్రసంగించారు.
ఇట్టి కార్యక్రమంలో భాగంగా సహాయక మోటార్



వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీ. ఇ. సురేష్ ప్రసంగిస్తు వాహనాలకి రిఫ్లెక్టీవ్ రేడియం స్టికర్స్ ప్రాధాన్యత మరియు రహదారి భద్రత ప్రమానాలు వాటి అవశ్యకత వివరించారు. కార్యక్రమ నిర్వహణకి సహకరించిన రవాణా శాఖ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

## 2025 ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక క్యాలెండర్‌ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**మల్కాజిగిరి నీలగిరి వార్త ప్రతినిధి**
ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక 2025 క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు బుధవారం తన నివాసంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ పత్రికా రంగంలో వాస్తవాలను నిర్భయంగా ఎప్పటికప్పుడు ప్రజలకు చేరుస్తున్న ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక యాజమాన్యాన్ని, సిబ్బందిని అభినందించి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గం ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ కుమ్మరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, సిరిగిరి రాజు, వెంకటేష్ ముదిరాజ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ డి.సిని కలిసిన కసిరెడ్డి బాస్కర్ రెడ్డి



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
సోమవారం జీహెచ్ఎంసీ, చందానగర్ సర్కిల్ 21, ప్రజావాణిలో%శా% స్టెటస్కోలో అక్రమ నిర్మాణం పూర్తి చేయడంపై ఉప కమీషనర్ మోహన్ రెడ్డి గారికి ఫిర్యాదు చేసిన 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి.

## ఎమ్మెల్యేను కలిసిన కామారెడ్డి మాస్టర్‌ప్లాన్ బాధితులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
కామారెడ్డి మాస్టర్ ప్లాన్ బాధిత రైతులు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డిని బుధవారం కలిశారు. మున్సిపల్ పాలకవర్గం మాస్టర్‌ప్లాన్ రద్దు కోసం తీర్మానం చేసినా.. అధికారికంగా జీవో రాలేదని వివరించారు. దీంతో స్పందించిన ఆయన మాస్టర్ ప్లాన్ రద్దయిందని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. కొత్త పాలకవర్గం కొలువైన తర్వాత మరోసారి చర్చిద్దామని రైతులతో అన్నారు. కార్యక్రమంలో రైతు ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కళాశాలకు పలు సేవలు అందించినందుకు గాను సతీష్ చంద్రకి అభినందనలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
కామారెడ్డి జిల్లా మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న సతీష్ చంద్ర తన 25 సంవత్సరాల సర్వీస్ ను విజయవంతంగా పూర్తి చేసుకొని, వృత్తి లో భాగంగా కళాశాల కు వివిధ రకాల సేవలు అందించినందుకు గాను, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ మీనా, అకాడమిక్ కో ఆర్డినేటర్ వనజ తో పాటు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం అతన్ని సన్మానించి అభినందనలు తెలియజేసారు.

# యువ రైతు బుద్ధ రాంబాబు ఆకస్మిక మరణం

**శోక సంద్రంలో స్నేహితులు బంధువులు**



కూకట్ పల్లి జనవరి 22 నీలగిరి వార్త

నీరుకుళ్ళ యువ రైతు బుద్ధ రాంబాబు తన చేను నుండి వడ్ల బస్తాలు ఎడ్ల బండి పై తీసుకు వస్తూ ఎడ్ల బండి పై నుండి కింద పడి ఆకస్మిక మరణం చెందారు.అందరితో ఆప్యాయంగా ఉంటూ, కల్మషం లేని మనసు, కలుపు గోలు మనిషి, కష్టజీవి, స్నేహానికి విలువనిచ్చే వాడు, తనతో కలిసి తిరిగిన స్నేహితులు అందరు నగరాలకు వలస పోతే తాను మాత్రం గ్రామంలోనే ఉంటూ వ్యవసాయాన్ని వృత్తి గా చేపట్టి, చమటచుక్కలు వడిచి ఆ చమటచుక్కలతో ధాన్యాన్ని వెలికితీసిన ఆదర్శ రైతు, కష్టజీవి అకాల మరణం పొందడం నిజంగా గుండెను తొలిచి వేస్తుంది తన మిత్రులు కన్నీటి పర్యతమయ్యారు. ఇలాంటి ఘటన ఎవరికీ జరగకూడదు. మాటలు రావడం లేదు, అని వారు అన్నారు.ఎన్ని అక్షరాలు రాసినా తక్కువే మిత్రమా నీ మరణం నిజంగా అందరి హృదయాలను బరువెక్కిస్తున్నది, కన్నీళ్ళు నిండిన కనులతో మాట్లాడలేని పరిస్థితి అని నీకు వినమ్రంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నము మిత్రమా అని వారు అన్నారు. బుద్ధ రాంబాబు మృతితో నీరుకుళ్ళ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# 8వ వార్డులో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ

**గ్రామ వార్డు సభలకు మంచి స్పందన**

**దరఖాస్తులు స్వీకరించిన మునిసిపల్ వార్డు అధికారులు**

**పాల్గొన్న 8వ వార్డ్ కౌన్సిలర్ నేతాల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్**

**కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ గృహాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే**




దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం ప్రజా పాలన వార్డుల సమావేశాన్ని నిర్వహిస్తుందని దేవరకొండ పట్టణంలోని 8 వ, వార్డు కౌన్సిలర్ నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ అన్నారు బుధవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన గ్రామ ప్రజా పాలన సభలో మున్సిపల్ కమిషనర్ తో కలిసి ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా కమిషనర్ వై సుదర్శన్ మాట్లాడుతూ రేషన్ కార్డులను దరఖాస్తు చేసుకోవాలని ఎడిట్ ఆప్షన్ సైతం ఉన్నదని కొత్తగా యాడ్ చేయవలసిన వారి దరఖాస్తు ఇచ్చినట్లయితే ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన తెలిపా. ఆన్లైన్ ద్వారా నూతనంగా రేషన్ కార్డు అప్లై దరఖాస్తు చేసుకున్న వారికి గుర్తించి అర్హులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంభం ఆంజనేయులు వార్డ్ ఆఫీసర్ పోలగోని కృష్ణయ్య ,ఎం .శంకర్ వెంకటేశ్వర్లు, వెంకటయ్య , నీలరవికుమార్, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్ధంపల్లిలో ప్రజా పాలన సభలో అధికారులపై ఘర్షణ



దేవరకొండ నీలగిరి వార్త

ఇద్ధంపల్లి లో గ్రామసభలో అనధికారికంగా స్టేజిపై కూర్చోవడం అధికారాలను దుర్వినియోగం చేయడం అవుతుందని ఇద్ధంపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నూతన గంటి రఘు అన్నారు. బుధవారం గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మల్రెడ్డి శ్రీలత రెడ్డి స్టేజిపై కూర్చొని సభను నిర్వహించడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రజాపాలన సర్వే ఇచ్చిన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు ఇంటి నిర్మాణాల గురించి ఇంతవరకు ఆన్లైన్ చేయలేదని అధికారులు అడిగితే సమాధానం చెప్పడం లేదని ఆయన వాపోయారు. గ్రామంలో ఘర్షణ వాతావరణం జరుగుతుందని తెలిసిన పోలీసులు దేవరకొండ సీఐ నరసింహులు గ్రామాన్ని చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు.

# అమ్మటోని గూడెంలో గ్రామ సభలో నిరసన



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని అమ్మటోని గూడెం గ్రామంలో గ్రామ సభలో రేషన్ కార్డులకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎలిజిబుల్ లిస్టు లో తమ పార్టీకి చెందిన వారివి లేవని గ్రామసభను అడ్డుకున్నారు ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బి బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు హరికృష్ణ మాట్లాడుతూ కేవలం ఎలిజిబుల్ లిస్టులో అవకాశ అవకతవకలు జరిగాయని వెంటనే విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ సభలో హరికృష్ణ తోపాటు గ్రామస్తులు సైతం అధికారులను నిలదీశారు పరిస్థితి విషమించడంతో దేవరకొండ సీఐ నరసింహులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు ఈ సందర్భంగా గ్రామ సెక్రెటరీ మాట్లాడుతూ చెప్పే విషయాలను అర్థం చేసుకోకుండా తొందరపాటులో ప్రజలు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.

# దేవరకొండలో పార్కు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే శంకుస్థాపన

**బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో చేపడితే రిబ్బన కట్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని అంటారా**

**సూటిగా ప్రశ్నించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాజులు ఆంజనేయులు**

**పార్కు వద్ద నిరసన తెలిపిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిపివేత**

**90 శాతం మా ప్రభుత్వం హాయంలోనే ఐదు కోట్లతో ఐదు ఎకరాలలో పార్కు**

**చివరకు కాంగ్రెస్ అంటూ ఆర్భాటం చేశారు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఖిల్లా దుర్గంలో ఐదు కోట్లతో ఐదు ఎకరాలతో నిర్మించినటువంటి పార్కు 2021లో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారని దేవరకొండ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు అన్నారు. బుధవారం స్థానిక దేవరకొండ ఖిల్లాదుర్గంలో గల పార్కును పెద్ద ఎత్తున పార్టీ శ్రేణుతో కలిసి నిరసనను వ్యక్తం చేసి కాంగ్రెస్ పార్టీ పార్కు అభివృద్ధికి కృషి చేయలేదని తప్పుడు సమాచారాన్ని ప్రజలకు చెబుతున్నారని ఆయన తెలిపారు. 2021లో కేటీఆర్ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులు, మాకం చంద్రమౌళి, రామావత్ రమేష్ నాయక్ ,జానీ బాబా, పొట్ట మధు ,ఖాదర్ బాబా, చిత్రం ఏసోబు, పొట్ట మురళి బాబా బ్రదర్స్,నజీర్, పల్ల లోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఖేల్ మేల్

**కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన ఏఎస్పి పి.మౌనిక ఐపీఎస్**

**విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ప్రయోజకులు కావాలి**

**సమయం చాలా విలువైనది వృధా చేయరాదు**

**ప్రతి సబ్జెక్టు 45 నిమిషాలు చదివి అనంతరం 15 నిమిషాలు రిలాక్స్ అవ్వాలి**

**స్వాగతం పలికి బొకే పూల మొక్కను అందించిన కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి**

**దేవరకొండ లాంటి గిరిజన ప్రాంతం నుండి ఐఏఎస్ ఐపీఎస్ లో రాణించేందుకు యువత కృషి చేయాలి**

**ఏఎస్పి పి. మౌనిక ఐపీఎస్**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ లాంటి ప్రాంతం నుండి ఐపీఎస్ ఐఏఎస్ లాంటి సివిల్స్ లో రాణించేందుకు పట్టుదలతో ప్రణాళిక బద్ధంగా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలను చేర్చుకోవచ్చని దేవరకొండ ఏఎస్పీ పి మౌనిక ఐపిఎస్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్పోర్ట్స్ మీట్ ఖేల్ మేల్ కార్యక్రమాన్ని ఏ ఎస్ పి తో ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులు పూలే బొకేలు అందించి ఘన స్వాగతం పలికారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మంచి లక్ష్యాలను ఎంచుకొని ఫ్యాషన్ తో కూడిన పోలీస్ ఉద్యోగం సాధించేందుకు విద్యార్థినీ విద్యార్థులు నేటి నుండి కలలు కనాలని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ రాజకుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్స్ అనుకూలించేటువంటి అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ ,వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డుల కార్యక్రమం



దేవరకొండ నీలగిరి వార్త

2025 జనవరి 21న హైదరాబాద్ నగరంలోని నాంపల్లిలోని బిర్లా ఆడిటోరియంలో ఒక ప్రతిష్ఠాత్మక సంఘటన జరిగింది, ఇందులో మార్షల్ ఆర్ట్స్ రంగంలో అద్భుతమైన విజ్ఞానం సాధనలను గౌరవించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించగా, శిహాన్ కేశవ్ గౌడ్ మల్లయిపారు. ఇది మార్షల్ ఆర్ట్స్ కళలో ముఖ్యమైన ఘట్టం గా నిలిచింది, ఎందుకంటే ఇందులో మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డులు మల్టీ టాలెంటెడ్ పురస్కార్ అవార్డు రైజింగ్ స్టార్ పురస్కార్ అవార్డుసొంతం చేసుకున్న పలువురు ప్రతిభావంతులైన వ్యక్తులు వారి కృషిని, అంకితభావాన్ని అంగీకరించి, ఆ రంగంలో చేసిన గొప్ప కృషిని గుర్తించడమయ్యింది.ఈ వేడుకలో పలువురు సీనియర్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్లు, ముఖ్య అతిథులుగా పాల్గొని అవార్డు గ్రహీతల కృషిని, అంకితభావాన్ని ప్రశంసించారు. ముఖ్య అతిథులుగా గి. సతీష్ మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, అలాగే చిత్కుల మహిపాల్ రెడ్డి అతిథి గౌరవంగా ఉన్నారు.ఈ అవార్డు కార్యక్రమంలో ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా నుండి ప్రతిభావంతులను గౌరవించటం జరిగింది. ఆ అకాడమీ వ్యవస్థాపకులు మరియు డైరెక్టర్ తేజవత్ చైతన్య, మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు అందుకున్నారు, ఇది ఆయన భారతదేశంలో మార్షల్ ఆర్ట్స్ వ్యాప్తికి చేసిన అంకితభావం మరియు కృషిని గుర్తించటం.ఇంకా పలువురు ప్రతిభావంతులు ఇతర అవార్డులతో గౌరవించబడ్డారు. మునిసీ అంజి బాబు మల్టీ టాలెంటెడ్ పురస్కార్ అవార్డు అందుకున్నారు, ఇది వివిధ రంగాల్లో ఆయన ప్రతిభను, శ్రద్ధను గుర్తించటం. మద బోయిన్నా తేజ వర్షిణి, పున్న శ్రీజన్, మాకం అఖిల్, రైజింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు పొందారు, వీరు వారి క్రమబద్ధమైన శిక్షణ ప్రతిభ కోసం గౌరవించబడ్డారు.

ఇక,బి. ఎశ్వరప్పకూడా మార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డు అందుకున్నారు, ఇది ఆయన ఈ కళకు చేసిన గొప్ప కృషిని గుర్తించటం.ఈ అవార్డు కార్యక్రమం శిహాన్ కేశవ్ గౌడ్ , వారి సీనియర్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్లు ఉపాధ్యాయులతో జాగ్రత్తగా నిర్వహించబడింది. వారు శిహాన్ రంగు గణేష్ గౌడ్ , శిహాన్ సి. అమర్సింగ్ గౌడ్ , మొహమ్మద్ ఖాజుద్దిన్ , సీనియర్ మాస్టర్ శిహాన్ గోపి గౌడ్ , శిహాన్ గణేష్ నాయక్ , డా. డి. రాము కయోగీ డా. జి. షైందర్ (సాయి యాదవ్) ఈ సాయంత్రం ఒక గొప్ప మార్షల్ ఆర్ట్స్ ఉత్సవంగా మారింది, ఇందులో మాస్టర్లు విద్యార్థులు అద్భుతంగా ఈ కళకు చేసిన కృషిని గౌరవించడం జరిగింది. అవార్డులు వ్యక్తిగత ప్రతిభను మాత్రమే కాకుండా, మార్షల్ ఆర్ట్స్ యొక్క ప్రధానమైన లక్షణాలు అయిన శాంతి, శక్తి మరియు పాత్ర అభివృద్ధిలో సహకరించగల అంగీకారాన్ని కూడా ప్రతిబింబించాయి.

ఈ కార్యక్రమం పాల్గొన్న ప్రతి ఒక్కరి మనస్సులో శాశ్వతమైన ముద్రను వేసింది, మార్షల్ ఆర్ట్స్ కళలో తమ ప్రయాణాన్ని అంకితభావం మరియు సంకల్పంతో కొనసాగించాలని ప్రేరణను అందించింది. తద్వారా తదుపరి తరం మార్షల్ ఆర్ట్స్ రంగంలో తమ కృషి, సాధనలను పెంచడానికి ప్రేరణ పొందింది.

# దేవరకొండ ఆర్టీసీ ఉద్యోగుల సమిష్టి కృషి



**ఆదాయంలో ప్రథమ స్థానంలో నిలిచిన దేవరకొండ డిపో**

**అభినందించిన రీజినల్ మేనేజర్ జానీ రెడ్డి**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపోలో బుధవారం ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానిరెడ్డి హాజరై మాట్లాడుతూ దేవరకొండ ఆర్టీసీ డిపో ఎంతో చరిత్ర కలిగిన డిపో అని, ఉద్యోగులు, కార్మికులు సమిష్టిగా కృషిచేసి సంక్రాంతి పండుగ, ఇతర పండుగల సందర్భంలో ప్రథమ స్థానంలో నిలిపారని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆదర్శ ఉద్యోగులుగా ఎంపికైన వారికి ప్రశంసా పత్రాలు, ప్రోత్సాహకాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య ఉద్యోగులు పాల్గొన్నారు.

# భారీ అగ్నిప్రమాదం జరిగిన సబ్ స్టేషన్ పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలో మంగళవారం నాడు కామారెడ్డి లోని సిరిసిల్ల రోడ్డులో గల 33/11కేవీ సబ్ స్టేషన్ లో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సబ్ స్టేషన్ లో ట్రాన్స్ఫారంలో సాంకేతిక సమస్యలతో ఒకసారిగా పేలుడు సంభవించడంతో భారీగా మంటలు చెలరేగడంతో ఆ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ స్థలానికి చేరుకొని పరిశీలించి మాట్లాడుతూ, విషయాన్ని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్తాము, త్వరలోనే దీని గురించి చర్చిస్తామని జిల్లా విద్యుత్ అధికారులతో మాట్లాడారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఆర్.వో గోపాల్ రెడ్డి, అశోక్ కుమార్ చీఫ్ ఇంజనీర్ (ఎం.ఆర్.టి) వరంగల్.శ్రవణ్ కుమార్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కామారెడ్డి జిల్లా బి ఎన్ కి చక్రవర్తి డివిజనల్ ఇంజనీర్ కామారెడ్డి .కిరణ్ చైతన్య అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కామారెడ్డి టౌన్విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బోర్ వేయించిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని 16వ వార్డులో నీటి సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి బోర్ వేయించడం జరిగింది సమస్య తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కాయ కొట్టి బోర్ ప్రారంభించడం జరిగింది.అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ... చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని, మున్సిపల్ కమిషనర్ స్పందన,వార్డు కౌన్సిలర్, చాట్ల వంశీకృష్ణ, జమీల్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన వార్డు సభలో కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని 14వ, వార్డులో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన, రైతు భరోసా. రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇల్లు. కార్యక్రమంలోని,పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియా ఆదికారులతో మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ ప్రజలకు దిమాగ ఉంటుంది అలాగే రేషన్ కార్డులో పేర్లు లేని వారు దిగులు వద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ స్పందన,ఆర్.వో గోపాల్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్,వినేత్ రెడ్డి. కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 15వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఈనెల 26 నుండి అమలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారే కాకుండా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకొని వారు కూడా ఇప్పుడు నిర్వహిస్తున్న వార్డు సభలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రజా పాలనలో ప్రజల చెంతకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వర్దల్లి శ్రీహరి, తన్వీర్, జ్యోతి, డిఈ సత్యరావు, వార్డ్ ఆఫీసర్ రహీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలందరూ చేరేలా చూడండి

**పాలకీడు మండల తాసిల్దార్ కమలాకర్, గ్రామ కార్యదర్శి రాజకుమార్,**

**ఆధ్వర్యంలో పాలకీడు మాజీ సర్పంచ్ బైరెడ్డి జితేందర్ రెడ్డి నాగలక్ష్మి**

**ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**



నీలగిరి వార్త పాలకీడు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పాలకీడు మాజీ సర్పంచి బైరెడ్డి జితేందర్ రెడ్డి నాగలక్ష్మి. అన్నారు. బుధవారం పాలకీడు మండల కేంద్రంలోని నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఈనెల 26 నుండి అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారే కాకుండా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకొని వారు కూడా ఇప్పుడు నిర్వహిస్తున్న గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రజా పాలనలో ప్రజల చెంతకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకీడు తాసిల్దార్ కమలాకర్, మాజీ సర్పంచి బైరెడ్డి జితేందర్ రెడ్డి నాగలక్ష్మి, గ్రామ కార్యదర్శి రాజకుమార్, ఏ ఈ ఓ శ్రీకాంత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిజన్ ఉద్యోగులకు కన్వర్షన్ అమలు చేయాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు**




నీలగిరి వార్త, సూర్యాపేట:-

విద్యుత్ శాఖ లో వివిధ హెూదాలలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం నాడు విద్యుత్ శాఖ ఎస్ ఇ కార్యాలయం వద్ద మూడవ రోజు జరుగుతున్న ఆర్టిజన్ ఉద్యోగులకు మద్దతుగా ఆయన దీక్షలో పాల్గొని ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నెల 25 వ తేది వరకు జరుగుతున్న ఆర్టిజన్ ఉద్యోగుల సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారని అన్నారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న హెల్పర్, లైన్ మెన్, ఇంకా సబ్ స్టేషను ల వద్ద పనిచేసే సిబ్బందిని గత బిఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్టిజన్ లుగా పేరు మార్చిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. చాలి చాలని జీతాలతో ఆర్టిజన్ లు పనిచేస్తున్నారని, నిరంతరం అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడానికి అదనపు గంటలు పనిచేస్తున్నారని , నలుగురు పనిచేసే చోట ఇద్దరు పనిచేస్తూ నిరంతరం విద్యుత్ సరఫరా చేయడానికి పగలు, రాత్రి విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టిజన్ లను కన్వర్షన్ చేయాలని, అర్హతలను బట్టి రెగ్యులర్ చేయాలని, అర్హతను బట్టి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పు ను అమలు చేయడం లేదని, విద్యుత్ శాఖను ప్రైవేటు పరం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఆర్టిజన్ లకు మద్దతుగా సిఐటియు తరపున పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జేఏసి చైర్మన్ మేడి మారయ్య, రాష్ట్ర వైస్ చైర్మన్ ఎన్నమల్ల నరేందర్, కన్వీనర్ కొండా నకులుడు, డివిజన్ కన్వీనర్ దయాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ చినపంగి తిరపతయ్య, డివిజన్ చైర్మన్ ముదుంబా వెంకటాచారి, కో కన్వీనర్ అక్కినపల్లి శ్రీశైలం, దాసరోజు రవింద్రాచారి, యాకయ్య, మహిళా చైర్మన్ నాగమణి, దీప్తి, శివలీల, పెరుమాళ్ల లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడే కలకోవ గ్రామసభ గ్రామసభకు-గ్రామ ప్రజలు అందరూ హాజరుకావాలి

**గ్రామపంచాయతీకార్యదర్శి దొంగరి సైదులు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 22

మునగాల: మండల పరిధిలోనికలకోవ గ్రామంలో, నేడు గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, తెలిపారు,వారు మాట్లాడుతూ,గ్రామప్రజాప్రతినిధులకి, మాజీప్రజాప్రతినిధులకు,గ్రామ పెద్దలకు,గ్రామస్థాయి అధికారులకు,ఉద్యోగులకి, యువజనసంఘాలవారికి,మహిళా సంఘాలవారికి,గ్రామప్రజలకి అందరికీతెలియపరచునదిఏమనగా తేదీ 23-01-2025 గురువారం రోజున ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయితీ కార్యాలయంనందు గ్రామసభనిర్వహించబడును, కావున ప్రజలందరూగమనించి యొక్క గ్రామసభలో అత్యధికంగా పాల్గొని గ్రామ సభను జయప్రదం చేయాలని, అదేవిధంగా గమనిక:

ఎజెండా అంశాలు

1.ఇందిరమ్మ ఆత్మీయభరోసా
2.ఇందిరమ్మ ఇండ్లు
3.కొత్త రేషన్ కార్డులు
4.రైతు భరోసా

పైనతెలిపినపథకాల గురించి గ్రామ సభ నిర్వహించబడును

కావున అందరూ ఇట్టి గ్రామసభకి హాజరు కాగలరు.ఓప్రకటనలో కోరారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 20 రోజుల పనిదినాలు ఎత్తివేయాలి

**వ్యవసాయకార్మికసంఘం జిల్లాఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 22



మునగాల: మండల పరిధిలోని రేపాల గ్రామంలో బుధవారం ఎం.పీ.ఓ.డాక్టర్ దారా శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈగ్రామసభలో వ్యవసాయ కార్మిక సంఘంజిల్లాఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య పాల్గొని మాట్లాడుతూ,ఉపాధి హామీ పనిలో 20 రోజు పని చేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలు ఇస్తాననడం సరైనది కాదని దాన్ని ప్రభుత్వం రద్దుచేసి అర్హులైన నిరుపేదలందరికీ,సంక్షేమపథకాలు అందించాలని గ్రామసభ అధికారికి వినతి పత్రంఅందజేయడంజరిగింది,ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారి అందరికీ పథకాలు అందజేయాలి

**కౌన్సిలర్ చింతలపాటి భరత మహాజన్**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట పట్టణం 17వ వార్డు చింతలచెరువు ప్రాథమిక పాఠశాల వద్ద ప్రభుత్వం నూతన ఆహార భద్రత వార్డు(రేషన్ కార్డు)మంజూరి మరియు ఇందిరమ్మ ఇండ్ల పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయడం కొరకు ఏర్పాటు చేసిన వార్డు సభ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ మాట్లాడుతూ. ప్రభుత్వం బుధవారం రోజున నిర్వహించిన వార్డు సభలో రేషన్ కార్డు రేషన్ కార్డుల కొరకు ప్రవేశపెట్టిన జాబితా లో 350 వరకు దరఖాస్తులు మరియు ఇందిరమ్మ ఇళ్ల కొరకు రెండు జాబితాలుగా ఒకటి ఇంటి స్థలం కలిగిన వారు సుమారు 207 దరఖాస్తులు మరియు ఇంటి స్థలం లేని వారు 320 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఈ జాబితాలో ఇంకా చాలామంది అర్హులైన వారి పేర్లు రాలేదని కొంతమంది అనర్హుల పేర్లు కూడా రావడం జరిగిందని తెలియజేస్తూ ప్రజలందరికీ ఇది దరఖాస్తుల జాబితాగానే చూడవలసిందిగా దీని తదనంతరం తుది అర్హుల జాబితాను మున్సిపల్ మరియు రెవెన్యూ సిబ్బంది సహకారంతో ఎంక్వైరీ చేసిన తర్వాత అర్హులైన లబ్ధిదారుల జాబితా వస్తుందని తెలియజేశారు. ప్రభుత్వం అర్హులైన అందరికీ మళ్ళీ అప్లై చేసుకునే అవకాశం ఇవ్వాలని, మొత్తం దరఖాస్తుల నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని తెలిపారు. తుది జాబితాలో అనర్హులకి చోటు కల్పించవద్దని అన్నారు. అధికారులు ఇచ్చిన జాబితాలో అనర్హుల పేర్లు కూడ వున్నాయని, వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ ఇఇ కిరణ్ , వార్డు ఆఫీసర్ ఖాదర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, మాజీ కౌన్సిలర్ వేల్పుల సుధాకర్, తదితర వార్డు పెద్దలు ,యువకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ సమావేశం

**బెట్టే తండా కల నెరవేర్చిన మోతిలాల్ నాయక్**

**వెంటనే మొదలు పెట్టాలని అధికారులకు ఆదేశాలు**



నీలగిరి వార్త పాలకీడు

జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పై ది 21-01-2025 మంగళవారం రోజున రాష్ట్ర సచివాలయంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఆర్ 11 వరకు పొడిగించాలని, ఇందుకు 100 కోట్ల రూపాయలు బెట్టె తండా ,చెక్ డ్యామ్ కు 7.5 కోట్లు కేటాయిస్తున్నాట్లు ప్రకటించారు.కృష్ణానది లిఫ్ట్ నీళ్లతో జాన్ పహాడ్ చెరువును నింపటానికి తగు చర్యలు తీసుకోవాలని,జాన్ పహాడ్ నుంచి కృష్ణా నది పంపు హౌస్ వరకు కోటి రూపాయలతో మెటల్ రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు, ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ , చీఫ్ ఇంజనీర్ రమేష్ , పాలకవీడు మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మోతిలాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సప్పిడి నాగిరెడ్డి యల్లాపురం మాజీ సర్పంచ్ తీగల వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు, సమావేశానంతరం పాలకీడు మండల నాయకులు మంత్రికికృతజ్ఞతలు తెలుపుతూశాలువాతో సత్కరించారు.

# అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ పల్లా నర్సింహా రెడ్డి**



దేవరకొండ నీలగిరి వార్త

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు నిర్వహిస్తున్న గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ పల్లా నర్సింహా రెడ్డి అన్నారు.బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో గ్రామాల్లో ప్రజలనుండి ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్ లు,వ్యవసాయ కూలీలకు 12000/-రైతు భరోసా, రేషన్ కార్డులు అందించడం కోసం దరఖాస్తులు తీసుకుందని వాటి ఆధారంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు అర్హులను గుర్తించాలని అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హులకు కాకుండా లబ్ధిదారుల ఎంపిక లిస్టులో అనర్హులు,ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు అన్ని గ్రామాల్లో ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంలో నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని అధికారులకు సూచించారు.గ్రామాల్లో కొంతమంది అనర్హులకు అర్హుల జాబితాలో పేర్లు రావడం మూలంగానే గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల్లో ఘర్షణలు జరగడానికి కారణమవుతున్నాయని ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసిన విధంగా పార్టీలకతీతంగా పారదర్శకంగా పథకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామాల్లో ఇండ్లు లేని వారికి,రేషన్ కార్డు లేనివారికి, భూమి లేనివారికి పేద బడుగు బలహీన వర్గాలకు మొదటి ప్రాధాన్యతగా అందించాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించి గ్రామ సభలో పారదర్శకంగా ఎంపిక చేయాలనీ గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలనీ ప్రభుత్వం,అధికారులను నర్సింహా రెడ్డి కోరారు.

# డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో మహర్షి విద్యార్థుల ప్రతిభ



నీలగిరి వార్త, సూర్యాపేట:-

బుధవారం వెలువడిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులోని ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ 3వ సెమిస్టర్ లో బీఎస్సీ(ఎంపీసీఎస్) స్టూడెంట్ ఇస్లావత్ యాకమ్మ 10కి 10 ఎస్ జీపీఏ సాధించినట్లు చెప్పారు. డిగ్రీ 3వ సెమిస్టర్ లో బీఎస్సీ(బీజెడ్ సీ) స్టూడెంట్ షేక్ అఫ్షా 9.20 జీపీఏ సాధించినట్లు తెలిపారు. డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్లో బీఎస్సీ (ఎంపీసీఎస్) స్టూడెంట్స్ పులుగుజ్జు ఐశ్వర్య 9.20,

కీసర వర్షిత, అక్కినపల్లి శ్రీవాణి 9.04 జీపీఏ, బీఎస్సీ(బీజెడ్ సీ) స్టూడెంట్ శివరాత్రి రాజేశ్వరి 9.04 జీపీఏ సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాలతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించినట్లు తెలిపారు. తాము కళాశాలను ప్రారంభించిన రెండవ సంవత్సరంలోనే యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలను తమ కళాశాల విద్యార్థులు సాధించడం పట్ల ఆనంద వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధించేలా పట్టుదలతో చదవాలని అన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గంటల వ్యవధిలో పోలీసులకు పట్టుబడిన చైన్‌స్నాచర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గంటల వ్యవధిలో మహిళా వృద్ధురాలి మేడలో బంగారు గోలుసు చోరీ చేసిన దొంగను హనుమకొండ సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్టు చేసారు. అరెస్టు చేసిన చైన్ స్నాచర్ నుండి పోలీసులు 3లక్షల 60వేల రూపాయల విలువగల 45 గ్రాముల బంగారు గొలుసుతో పాటు ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసిపి దేవేందర్ వివరాలను వెల్లడిస్తూ వరంగల్ జిల్లా, నర్సంపేట మండల కేంద్రానికి చెందిన ములక విజయ్ కుమార్ (29) హైదరాబాద్‌లోని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి వద్ద కారు డ్రైవర్ పనిచేస్తూ డబ్బు సంపాదించేవాడు. నిందితుడు ఇదే సమయంలో మద్యానికి బానిసగా మారడంతో చేడు వ్యసనాలకు బానిస ఆయ్యాడు. తనకు వచ్చే అదాయంతో తన జల్సాలకు సరి పోకపోవడంతో నిందితుడు స్నేహితులు, పరిచయస్తుల వద్ద అప్పులు చేస్తూ జల్సాలు చేసేవాడు. ఈ క్రమంలో అప్పు ఇచ్చిన వారు ఇచ్చిన డబ్బు తిరిగి ఇవాల్సిందిగా నిందితుడిపై ఒత్తిడి తీసువస్తుండంతో పాటు, ఇదే విషయంలో నిందితుడుకి భార్యతో గోడవలు జరగడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందు కొసం నిందితుడు ఒంటిగా వేళ్ళే మహిళల మెడలో బంగారాన్ని చోరీలు చేసేందుకు సిద్దపడ్డాడు. నిందితుడు తాను అనుకున్న ప్రకారం నిన్నటి రోజున మధ్యాహ్నం 12.15 గంటల సమయంలో కోత్తూరూ జెండా ప్రాంతంలో ఓ వృద్దురాలు ఒంటరిగా కాయగూరలు కోనుగోలు చేసి తిరిగి ఇంటిలోకి తిరిగి వెళ్ళే క్రమంలో ఇంటి గేటు తీసే సమయంలో నిందితుడు ఒక్కసారిగా సదరు వృద్దురాలి మెడలోని బంగారు గోలుసు చోరీ చేసి అక్కడి నుండి తప్పించుకోని పారిపోయినాడు. ఈ సంఘటనపై బాధిత మహిళ వృద్దురాలు హనుమకొండ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడంతో తక్షణమే అప్రమత్తమైన హనుమకొండ పోలీసులు సిసిఎస్ పోలీసుల సహకారంతో పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడుని పోలీసులు అరెస్టు చేసిన చోరీ చేసిన బంగారు గోలుసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఇదే తరహాలో ఖమ్మం,జనగాం,వరంగల్, కాజీపేట,పర్వతగిరి, సుబేదారి పోలీస్ స్టేషన్ల పరిధిలో చైన్ స్నాచింగ్ లకు పాల్పడ్డాడు.

# జానపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవానికి పటిష్ట పోలీసు భద్రత

**జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్**



నీలగిరి వార్త పాలకీడు

ఈనెల 24వ తేదీన నిర్వహించనున్న జానపాహడ్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఈరోజు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఉత్సవం జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు, దర్గాను సందర్శించి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటిష్ఠమైన భద్రత ఏర్పాట్లను చేస్తున్నాము అని తెలిపినారు, ప్రజలు సోదరభావం తో కలిసిమెలిసి ఉత్సవం నిర్వహించుకోవాలని కోరినారు. దర్గా పరిసరాలు, క్యు లైన్స్, బారికెడ్స్ ఏర్పాటు, వాహనాల పార్కింగ్ స్థలాలు, ఉత్సవ ప్రాంతంలోకి వచ్చిపోయే మార్గాలను ఎస్పీ వివరించడం జరిగినది. ఉత్సవ ప్రాంతంలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నాము అన్నారు. వాహనాలు రద్దీ వల్ల భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ రెగ్యులేషన్ చేస్తూ, పార్కింగ్ పాయింట్ లు ఏర్పాటు చేశామని తెలిపినారు. పోలీసు సూచన మేరకు వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని, రోడ్ల పక్కన వాహనాలు నిలిపి భక్తులకు అసౌకర్యం కలిగించవద్దు అని కోరారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా రక్షణ కల్పిస్తూ బందోబస్తు నిర్వహించాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్ళాలని స్థానిక డి.ఎస్.పి, సీఐ, లను ఆదేశించారు. ఎస్పి వెంట డి.ఎస్.పి,శ్రీధర్ రెడ్డి, సీఐ చరమంద రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, స్థానిక ఎస్సై లక్ష్మీ నరసయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులను గుర్తించుటకొరకు గ్రామసభలు: హాజరైన డిప్యూటీ సీఈవో శిరీష

**గ్రామ సభల్లో 370 దరఖాస్తుల స్వీకరణ**

**ఆరుగ్రామసభల్లో పాల్గొన్న మండలప్రత్యేకఅధికారులు**

**ఆర్డీవో ఎల్ సూర్యనారాయణ**



మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: జనవరి 22:

మునగాల:తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న సంక్షేమపథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడానికి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి బి శిరీష అన్నారు, ఈనెల 24 వరకు మండలంలోని 22 గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం కోసం షెడ్యూల్ విడుదల చేసిన అధికారులు రెండవ రోజు మండలంలోని 6 గ్రామాలైన మాదావరం,సీతానగరం,రేపాల, ముకుందాపురం,నరసింహపురం, గ్రామాల్లో రైతుభరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన సంక్షేమపథకాలు అందుకునేందుకు అర్హులైన వారిని గుర్తించేందుకు గ్రామసభలునిర్వహించగా ఆరు గ్రామాల్లోని గ్రామసభల్లో అధికారులు పాల్గొని మాట్లాడారు, ఈనాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి తమపేర్లునమోదు కానీ గ్రామాలకు చెందిన లబ్దిదారులు370 మంది నూతనంగా దరఖాస్తులను అందించగా వీటిని అధికారులు స్వీకరించారు, ఇందులో రైతు భరోసా కు 26, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు 282, రేషన్ కార్డులకు 201,ఇందిరమ్మ ఇండ్లకు370, మంది దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులుతెలిపారు, గ్రామ సభల్లో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బి ప్రవీణ్ కుమార్,ఆధ్వర్యంలో పోలీసులుబందబస్తు నిర్వహించారు,ఈకార్యక్రమంలో ఆర్డీవో ఎల్ సూర్యనారాయణ, మండల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఏవో బుంగ రాజు, ఏంపీఓ దార శ్రీనివాస్, ఏఈ వసంత,ఏపిఎం నాగేల్లి నాగేష్, ఏపీవో, శైలజ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాపరాజు రామారావు, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదంచేయండి

**వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన సిపిఎం**

**పార్టీజిల్లానాయకులు దేవవరం వెంకట్ రెడ్డి**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 22

మునగాల: మునగాల మండల కేంద్రంలో ఈనెల 25వ తారీకు నుండి 28వ తారీకు వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగు సిపిఎం పార్టీ తెలంగాణరాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని మునగాల గ్రామకమిటీ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని అన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేసినారు గ్రామసభలని కాలయాపనచేయకుండాగతంలో ప్రజాపాలనలో,దరఖాస్తులు చేసుకున్నవాటిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వపథకాలు అందేలా చూడాలని కోరినారు రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలనిడిమాండ్ చేసినారు, ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శులు కిన్నెర వెంకన్న, గడ్డం వినోద్, గోపాలం, ఇటికాల వెంకులు, ఎంకన్న, నెమ్మది ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి ఎమ్మెల్యే పద్మారావుకు పరామర్శ



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 22

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ను పరామర్శించారు.ఉత్తరాఖండ్ పర్యటనకు వెళ్లిన ఆయన అస్వస్థతకు గురై చికిత్స అనంతరం హైదరాబాద్ చేరుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం మధ్యాహ్నం సికింద్రాబాద్ మోండా మార్కెట్ సమీపాన ఉన్న గౌడ్ నివాసానికి వెళ్లి ఆయన్ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్,వీ.శ్రీనివాస్ గౌడ్, పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత,మాజీ ఎంపీ బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ సలీం తదితర ప్రముఖులు పద్మారావును పరామర్శించారు.

# 29వ డివిజన్ ప్రజా పాలన వార్డు సభలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే , నగర మేయర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నగర పరిధిలోని 29వ డివిజన్ కుంటి భద్రయ్య గుడి వద్ద బుధవారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు సభలో స్థానిక వరంగల్ (పశ్చిమ)నియోజక వర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి. ఈ సందర్భగా డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే మేయర్ ప్రసంగించిన అనంతరం వివిధ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల నుండి దరఖాస్తు లు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు పూర్ణ నాయకులు బుద్ధ జగన్ రుద్ర శ్రీనివాస్ తాళ్ళపెల్లి సంతోష్ గొల్ల రాజయ్య ఎర్ర రాజు శ్రీరాముల సురేష్ కిరణ్ అక్బర్ తహసీల్దార్ ఇక్బాల్ టి ఎం సి రమేష్ ఆర్ ఐ లు విజయ్ గిరి బాబు లింగ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించాల్సిన బాధ్యత విద్యార్థిని విద్యార్థులది

**తుమ్మ గోపి.సర్కిల్ ఇన్స్పెక్టర్ మట్టెవాడ**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని డాక్టర్స్ కాలనీ లో బుధవారం శ్రీ శివాణి ఫార్మా కాలేజీలో నిర్వహించిన ప్రమాదాల నియంత్రణ అందరు బాధ్యత అవగాహన సదస్సులో కొత్తవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని తుమ్మ గోపి మాట్లాడుతూ రోజు రోజకు పెరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా విద్యార్థులు వాహనాలు నడిపే విషయంలో తూచా తప్పకుండా నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలకు గురి కాకుండా చూసుకోవాలని దురదృష్టవశాస్తూ ప్రమాదం జరిగినట్లయితే ఆ ప్రమాదంకు సంబంధించిన కుటుంబానికి నష్టము జరుగుతే ఎవరు తీర్చలేదని కాబట్టి విద్యార్థులు జాగ్రత్త వహించి నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివాని ఫార్మ కాలేజ్ ప్రిన్సిపాల్ జి. శ్రీధర్ బాబు, వైస్ ప్రిన్సిపల్ కే. సుధీర్ కుమార్, కాలేజీ ఫ్యాకల్టీస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గందరగోళం మధ్య కొనసాగుతున్న గ్రామ సభలు

**ఆరు గ్యారంటీలు, రేషన్ కార్డుల కోసం నిలదీతలు**



ముదిగొండ నీలగిరి వార్త జనవరి 22

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 26 నుంచి అమలు కానున్న పథకాలపై గ్రామ సభల్లో ఆరుగ్యారంటీల అమలుపై అధికారులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ సభలు, వార్డు సభలు గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సభల్లో ప్రజలు, అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంటున్నది. ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన లబ్ధిదారులకు రాలేదని ఆత్మీయ భరోసా అర్హులు కాని వారికి ఇచ్చి నిజమైన అర్హులకు ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు రెండు లక్షల రుణ మాఫీ కాలేదు.. తులం బంగారం ఇవ్వలేదు.. రైతు భరోసాకు ఇంతవరకు జాడ లేదు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు అర్హులైన లబ్ధిదారులకు ఆత్మీయ రైతు భరోసా జాబితాలో పేర్లు రాలేదని అసలైన లబ్ధిదారులు ఎంపీడీఓ,తహశీల్దార్ పై ప్రశ్నల వర్షం కురిపించారు అనంతరం వారు ఎంతో ఓపికగా సమాధానం చెప్తున్నా కొంత మంది మద్యం సేవించి అసభ్యంగా మాట్లాడుతూ ప్రవర్తించడంతో సభ మధ్యలోనే తహశీల్దార్, ఎంపీడిఓ వెనుదిరిగారు అయితే జనం నోర్లు మూయించేందుకు పోలీసులు రంగంలోకి దిగి బలవంతంగా అడ్డుకుంటున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందంటూ ప్రజలు మండి పడుతున్నారు. మార్పు కోసం కాంగ్రెస్‌కు ఓటేస్తే మా బతులకును ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్ళీ గ్రామ సభలు

**మొదటి జాబితాలో పేర్లు రాని వారు ఈ సభల్లో నమోదు చేసుకోవచ్చువాటి ఆధారంగా వెంటనే అర్హులను గుర్తించి పథకాలు ఇస్తాం తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 22

నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

నేలకొండపల్లి : నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్ళీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం మోటపురం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, పైనంపల్లి, అప్పలనర్సింహాపురం, కట్టుకాచారం, కొంగర, బుద్దారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి ప్రసంగించారు. గతంలో జరిగిన గ్రామ సభల్లో దరఖాస్తు ఇచ్చి ప్రస్తుతం ఈ నెల 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాకపోతే ఎవరూ కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. వారి కోసమే మళ్లీ ఈ గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నాలుగు రోజులు పాటు విడతల వారీగా ఆయా గ్రామాల్లో జరిగే గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకునే వారిలో నిజమైన అర్హులు ఉంటే వారికి వెంటనే పథకాలను అందించడం జరుగుతుందన్నారు. రెచ్చగొట్టే మాటలను ఈ ప్రభుత్వం పట్టించుకోదని చిత్తశుద్ధితో పనిచేయడమే ఈ ప్రభుత్వానికి తెలుసన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. పాలేరు నియోజకవర్గం లోని అన్ని మండల గ్రామాల్లో ఇప్పటికే దాదాపుగా అన్ని రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మద్దినేని బేబి స్వర్ణ కుమారి, ఆర్డీవో నర్సింహారావు, స్పెషల్ ఆఫీసర్ రమేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు (పారాక్వాట్) తాగిన వ్యక్తుల ప్రాణాలను కాపాడిన మెడికవర్ హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ వైద్య విభాగం




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అత్యాధునిక వైద్య సేవలను అందిస్తూ, అనుభజ్ఞులైన డాక్టర్స్ కలిగిన మెడికవర్ హాస్పిటల్స్ లో గడ్డి మందు తాగిన వారిని సరైన సమయంలో తీసుకోని వస్తే ఆధునిక వైద్యం అందిస్తూ వారికీ కొత్త జీవితాన్ని అందిస్తున్నారు. ఇటీవల ఇద్దరు వ్యక్తులు రవి, 36 ఏళ్ళు, వెంకన్న, 23 ఏళ్ళు కొన్ని అనివార్య కారణాలు వల్ల 50%ఎశ్రీ% పైన మోతాదులో గడ్డి మందుని త్రాగడం జరిగింది.చాలా క్లిష్టమైన పరిస్థితిలో స్పృహ తప్పి పడిపోవడం వల్ల కుటుంబసభ్యులు వెంటనే వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ విభాగానికి తీసుకొనిరావడం జరిగింది.వైద్య బృందం వెంటనే ఇంట్యూబేషన్ ద్వారా వాళ్ళ వాయు మార్గం ప్రభావితం కాకుండా చికిత్స అందిస్తూ మరియు టాక్సిన్ శోషణను తగ్గించడానికి యాక్టివేటెడ్ చార్కోల్‌తో గ్యాస్ట్రిక్ లావేజ్ చేయడం జరిగింది. ఇది విషపూరితమైన సందర్భాల్లో టాక్సిన్ శోషణను తగ్గించడానికి ఉపయోగించే ఒక వైద్య విధానం. గ్యాస్ట్రిక్ లావేజ్‌లో కడుపుని కడగడం మరియు రక్తప్రవాహంలోకి వాటి శోషణను నిరోధిస్తుంది. హెమోపెర్ఫ్యూజన్ మరియు హిమోడయాలసిస్‌తో సహా అధునాతన చికిత్స ప్రోటోకాల్‌ను అందించడం మరో పక్క ఏమైనా అవయవలమీద ప్రభావితం చేస్తాయేమో అని నిరంతరం పర్యవేక్షిస్తూ చికిత్స అందించడం జరిగింది. అనంతరం పూర్తిగా కోలు కున్నాక డిశ్చార్జ్ చేయడం జరిగింది.అనంతరం క్రిటికల్ కేర్ వైద్య విభాగం డాక్టర్స్ మాట్లాడుతూ సరైన సమయం లో 6 గంటల వ్యవధిలోపు కనుక తీసుకొనిరాగలిగితే మా వైద్య బృందం హిమోపేర్ఫుషన్ అనే ప్రక్రియ ద్వారా శరీ రం ఇతర అవయవాల మీద విషప్రభావం పడకుండా అన్ని చర్యలు తీసుకోవచ్చు అని అన్నారు.ఈ యొక్క కా ర్య క్రమం లో డాక్టర్ శ్రావణ్ కుమార్ జోగు – కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ , డాక్టర్ .లక్ష్మి దీపక్ –కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ ,డా.ప్రదీప్ రాజన్న–కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్ ,డా.అరుణ్ కుమార్ దర్నా–కన్సల్టెంట్ ఫిజీషియన్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే గ్రామసభల ఉద్దేశం

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



చిల్పూర్ మండలం చిన్నపెండ్యాలలో నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామస్తులవద్దకు వెళ్లి మీరు దేనికి దరఖాస్తు చేసుకున్నారు.లిస్ట్ లో పేరు వచ్చిందా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. లిస్టో పేరు లేని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ సభలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన, కుల గణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత నాదని స్పష్టం చేశారు. వ్యవసాయం చేసే ప్రతీ ఎకరానికి రైతు భరోసా అందించడం జాతుగుతుందని అలాగే భూమి లేని, ఉపాధి హామీ పనులకు వెళ్లే నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి 12వేల రూపాయలు అందించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 40లక్షల రేషన్ కార్డులు, 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇల్లు అందించనుందని ఇంకా ఎక్కువైనా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. గ్రామ సభలలో నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా గ్రామస్తులు అధికారులకు సహకరించాలని సూచించారు. ఇందులో ఎలాంటి రాజకీయాలకు అవకాశం లేదని స్పష్టం చేశారు. చిన్నపెండ్యాల గ్రామం జాతీయ రహదారికి అనుకోని ఉన్నందున త్వరలోనే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు అలాగే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. చిన్నపెండ్యాల గ్రామానికి సాగు నీరు అందించేందుకు 2కోట్ల చెక్ డ్యామ్ నిర్మించి సాగు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. చిన్నపెండ్యాల నుండి పెద్దపెండ్యాల రోడ్డుకు త్వరలోనే మంజూరు వస్తుందని అన్నారు. చిన్న పెండ్యాల గ్రామంలో 4లైన్ల రహదారి నిర్మించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. చిన్నపెండ్యాల గ్రామం మొదటి నుండి రాజకీయంగా అండగా ఉంటుందని చిన్నపెండ్యాల గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, తహసీల్దార్, ఇతర మండల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా చదవాలి




**ఉన్నత ఆశయాలతోనే విద్యను అభ్యసించాలి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి 100కు 100 మార్కులు సాధించాలని ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు బుధవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్ లో వరంగల్ వడుప్స ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓరియంటేషన్( సాఫల్య 20 25) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులను ఉద్దేశించి చిన్న జీయర్ స్వామి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ఉన్నత చదువులు చదవాలని విలువలతో కూడిన చదువులు చదవాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా చదవాలన్నారు..విద్యార్థుల తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో చదువుతూ సెల్ ఫోన్ లాంటి వాటికి ఎక్కువ సమయాన్ని ఇచ్చి సమయం వృధా చేయకుండా శ్రద్ధ ఉంచాలన్నారు.ముఖ్య రాష్ట్ర ముఖ్య సలహాదారు ప్రజ్ఞా వికాస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ప్రజ్ఞా వికాస్ తరఫున రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ఓరియంటేషన్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తస్మా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆడెపు శ్యామ్, నడివెల్లి వెంకటేశ్వరరావు, వడుప్స జిల్లా అధ్యక్షులు అంకటి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి బిల్లా రవి, కోశాధికారి ఠాగూర్ జ్ఞానేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సతీష్, ట్రస్మ ప్రతినిధులు కోడం శ్రీధర్, చక్రపాణి, రాజు, కిరణ్, వెంకట్ రామ్, వరంగల్ జోన్ అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్, జోన్ ప్రతినిధులు దాసి సతీష్ మూర్తి, గోపు ప్రవీణ్, శ్రీనివాస్, మోహన్, రవి, వెంకటేశ్వర్లు, శరత్ బాబు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు వికాస తరంగిణి ప్రతినిధులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లూ టూత్ స్పీకర్ బహూకరణ



నీలగిరి వార్త గరిడేపల్లి

మండల పరిధిలోని కట్టవారిగూడెం ప్రాథమిక పాఠశాలలో హుజూర్ నగర్ కు చెందిన ఓపెన్ ఐస్ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున పాఠశాలకు బ్లూటూత్ స్పీకర్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓపెన్ సొసైటీ ఆధ్వర్యంలో పలు రకాలుగా అనేక సేవలను కొనసాగిస్తున్నామని సొసైటీ సభ్యులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సులువ శ్రీనివాస్ పట్టేటి చంటి ఉపాధ్యాయు రాళ్లు వి. విజయలక్ష్మి .ఎన్ సంధ్య పంచాయతీ కార్యదర్శి షేక్ మన్సూ ర్ . యం.ప్రవీణ్ టి. శ్రీనివాస్ యం నాగరాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి రూపశిల్పి ఆచార్య గంగాధర్ కలిసిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజేష్ కన్నా



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్‌లో గల జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ తెలంగాణ తల్లి రూప శిల్పి ఆచార్య తోపారం గంగాధర్ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాద పూర్వకంగా కలిసి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరి అందచేశారు అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ నిరుపేద గంగపుత్ర కులములో జన్మించిన ఆచార్య గంగాధర్ ను వర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ గంగపుత్ర సంఘము తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో ఆచార్య గంగాధర్ గంగపుత్ర నిరుపేద గంగపుత్ర విద్యార్థుల విద్యా వికాసానికి కృషిచేస్తూమరిన్నిఉన్నతపదవులు స్వీకరించాలని ఆకాంక్షించారు.

# కుటుంబ క్షేమం కోసమైనా హెల్మెట్ ధరించి వాహనం నడపండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



మీ కుటుంబం క్షేమం కోసమైన ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకోని రోడ్డు రవాణా శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసి బ్యెక్ ర్యాలీకి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హజరయి ఈ ర్యాలీలో పాల్గోన్నారు. ఈ ర్యాలీని పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి పచ్చ జెండా పూపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సి వుంటుందని. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని. హెల్మెట్ ధరించడం అలవాటుగా మార్చుకోవాలని. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో అధికంగా తలకు గాయాలు అయి వాహనదారుడు మరణిస్తున్నాడని. ప్రతి వాహన దారుడు క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, మీ అధారపడి జీవిస్తున్న మీ కుటుంటుంబ కోసమైన ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపడం అవసరమని తెలియజేసారు.ఈ కార్యక్రమములో జిల్లా రవాణాశాఖాధికారి పుప్పాల శ్రీనివాస్, అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఎసిపిలు సత్యానారయణ ,నాగయ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, సతీష్,చంద్రశేకర్‌తో పాటు రోడ్డు రవాణా శాఖ ,పోలీసుశాఖ చెందిన అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

# యువత నిరాశా నిస్పృహాలకు లోను కావద్దు

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ**



ఖమ్మం నీలగిరి వార్త జనవరి 22:

ఉద్యోగం రాలేదని ఉపాధి అవకాశాలు అందుబాటులో లేవని అనే ఆలోచనలతో యువత నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ధైర్యంతో ముందడుగు వేయాలని ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు అన్నారు. స్వామి వివేకానంద స్వామి జయంతి వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో మహిళలకు టైలరింగ్ శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ తమ వంతుగా నిరుద్యోగులైననటువంటి యువతను ప్రోత్సహిస్తుందని అన్నారు. టైలరింగ్ లో శిక్షణ పొంది వృత్తిలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కమిటీ నాయకులు పిడీజీ డాక్టర్ ఏ రాఘవరెడ్డి, విశ్వేశ్వర రావు, దుర్గా నాగేశ్వరరావు, వెంకయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

